VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 31-05-2023 సంపుటి: 04 సంచిక: 239 పేజీలు: 8 వెల: రూ 3-00

# ప్రజా సంక్షేమమే జగన్ పాలన లక్ష్యం

**నాలుగేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత**
**చంద్రబాబు, జనసేనాని గుంటనక్కల్లా వస్తున్నారు**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే**
**మరోమారు పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలి**
**పార్టీ కార్యాలయంలో సంబరాల వేళ సజ్జల పిలుపు**





అమరావతి,మే30(: ఎన్నికలు వస్తున్న వేళ గుంటనక్కలు ఏకమవుతున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటు విమర్శలు చేశారు. కొత్తగా భ్రమలు కల్పించేందుకు చంద్రబాబు ప్రయత్నాలు సాగిస్తున్నారని సజ్జల ఆరోపించారు. పొత్తులు లేకుంటే పాలిటిక్స్ లేవనే కలర్ ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తన పాచికలు పారేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను తిప్పుకొట్టాలని ఆయన క్యాడర్ కు పిలుపునిచ్చారు..తెలుగుదేశం, జనసేన పార్టీని ఉద్దేశించిన ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఆర్కెస్ట్రా పెట్టుకొని పగటి వేషగాడిలా, పిట్టలదొరలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సజ్జల రామకృరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు వైఖరిపై సజ్జల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన పథకాలను వైసీపీ రద్దు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి పథకాలు చంద్రబాబు అమలు చేశారు, వాటిలో ఏం రద్దు చేశావెూ చెప్పాలన్నారు. అన్నా క్యాంటీన్‌ను, చంద్రన్న కానుకలపై డప్పు కట్టుకోవటం మినహా చేసిందేమీ లేదన్నారు. ప్రజానేత జగన్ మోహన్ రెడ్డి పదేళ్ళపాటు ప్రజల్లో తిరిగారు కాబట్టే ఆయన్ను నమ్మి జనం అధికారం కట్టబెట్టారని సజ్జల అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు జగన్‌కు మాత్రమే మద్దతు ఇవ్వటం వెనుక కూడ ఇదే కారణమని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో చాలా అలర్ట్‌గా ఉండాల్సిన పరిస్థితి ఉందని క్యాడర్‌కు సజ్జల సూచించారు. ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా వెన్నుపోట్లు, కత్తిపోట్లు ఉంటాయని అన్నారు. ప్రజలు ఆశలు పెట్టుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను కుట్రలతో కూల్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు మరో మూడు నుంచి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందన్నారు. అప్పటి వరకు అంతా కలసిపని చేయాలని సజ్జల పిలుపు నిచ్చారు. చరిత్ర కూడా అవకాశం ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో 175 టార్గగెట్‌ను రీచ్ అవ్వటానిక అవసరమైన అన్ని వనరులను సద్వినియెూగం చేసుకోవాలని క్యాడర్‌కు సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పాలన అందించడం జగన్‌కే సాధ్యమయ్యిందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. జగన్‌ను ఎదుర్కొనే దైర్యం ఎవరికీ లేదని, ప్రజలు జగన్ పాలనపై నమ్మకంతో ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులంతా

సమైక్యంగా పని చేసి మరోమారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు సీనియర్ నేత ఉమారెడ్డి వెంకటేశ్వర్లు. చరిత్రలో ఏ నాయకుడికి రానంత ప్రజాదరణ జగన్‌కు వచ్చిందని అన్నారు. ఈ రాష్ట్రం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుందనే నమ్మకంతోనే జగన్‌కు నాయకత్వాన్ని అప్పగించారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజల్లోకి వెళ్ళి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగన్‌కు దక్కిందని తెలిపారు. ఇలాంటి పాలన మరలా రావాలనే ప్రజలు ఎదురు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోను అమలు చేశారు,

## చంద్రబాబుకు అంత సెక్యూరిటీ ఎందుకో

**వారిని తొలగిస్తే బాబు పని అయిపోయినట్లే**
**బాబు కాలు కూడా ఇక బయట పెట్టలేడు**
**సెక్యూరిటీ తొలగించాలని కేంద్రాన్ని కోరుతా**
**ఆముదాలవలస బైక్ ర్యాలీలో స్పీకర్ తమ్మినేని**

శ్రీకాకుళం,మే3): టీడీరీ అధినేత, ప్రతిపక్షనాయకుడు నారా చంద్రబాబుకు ఎందుకు బ్లాక్ డ్రెస్ కమాండర్లు అంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. ఈ సెక్యూరిటీని తొలగించాలని స్పీకర్ గా కేంద్ర ప్రభుత్వానికి అప్పీల్ చేస్తానని స్పష్టం చేశారు. చాలా మంది నేతలకు హెచ్చరికలు ఉన్నాయని అయినా ఈయనకే ఎందుకు జడ్ ప్లస్ కేటగిరిని కేంద్ర ప్రభుత్వం కేటాయించిందో చెప్పాలన్నారు. హెచ్చరికలు ఉన్న నేతలందరికి సెక్యూటరీ ఇస్తారా అని ప్రశ్నించారు. దీనిపై పునరాలోచించాలని స్పీకర్ కోరారు. సెక్యూరిటీ లేకుంటే చంద్రబాబు ఎక్కడికీ కదలేరని విమర్శించారు. వారిని చూసే హంగామా చేస్తుంటారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపైన చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆమదాలవలసలో వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం చంద్రబాబుపై సంచలన కామెంట్స్ చేశారు. ముందు దివంగత నేత మాజ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి తమ్మినేని సీతారం నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ.. చంద్రబాబు మహానాడులో లేనిపోనీ హామీలు గుప్పించి మరోసారి ప్రజలను మోసాం చేసేందుకు సిద్ధ పడుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడుపై పరుష పదజాలాలతో మండిపడ్డారు. అసలు ఆయనకు సెక్యూరిటీ లేకపోతే బయటకు రాలేరని.. ఆయన ఫినిష్ అయిపోతారని కామెంట్ చేశారు. ఆయన పాలనపై తూర్పార బట్టారు. ఎన్టీఆర్ ను అధికారం నుంచి దించి వెన్నుపోటు పొడిచారన్నారు.



## రాగల 24 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

విశాఖపట్నం: కోస్తా జిల్లాల్లో రాగల 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంగళవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.రాజోలు మండలం తాటిపాకలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. ఏలూరు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులతో వర్షం పడింది. నెల్లూరు నగరంలో గాలివాన బీభత్సం సృష్టించింది.



## మెడిసిటీ మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు

**వచ్చే ఏడాది అడ్మిషన్లు నిలిపివేత**
**కౌన్సిలింగ్ లో కాలేజీ పేరు తొలగింపు**



అమరావతి: సుజనా చౌదరికి చెందిన మెడిసిటీ మెడికల్ కాలేజీ గుర్తింపును నేషనల్ మెడికల్ కౌన్సిల్ రద్దు చేసిందిహైదరాబాద్ శివార్లలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘన్‌పూర్‌లోని మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరిట సుజనా చౌదరీ ఈ కాలేజీ ఏర్పాటు చేశారు. 2002లో ఏర్పాటు చేసిన ఈ కాలేజీ కింద ఏటా వంద మెడికల్ అడ్మిషన్లు యూనివర్సిటీ కౌన్సిలింగ్ ద్వారా కేటాయించేవారు. ఫిబ్రవరి 2017 నుంచి సీట్ల సంఖ్య 150కి పెరిగింది. ఈ కాలేజీ పలు అక్రమాలకు పాల్పడినట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) గుర్తించింది. 40 ఎకరాల విస్తీర్ణంలో ఈ మెడికల్ కాలేజీని 2001-02లో నిర్మించగా 2012-13 విద్యా సంవత్సరం నుంచి ఈ కాలేజీలో మెడికల్ అడ్మిషన్లకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతించింది. ప్రస్తుతం ఈ కాలేజీలో 750 మంది ఓఃబూ విద్యార్థులు, 150 మంది ఖఉ విద్యార్థులు ఉన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన సీఎస్ జవహర్ రెడ్డి

తాడేపల్లి: ఏపీ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి, సీఎం స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఆయన కార్యదర్శులు కె. ధనుంజయ్ రెడ్డి, రేవు ముత్యాలరాజు, అదనపు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా కూడ ఉన్నారు.



## నిర్మల్ ఛారిటీని సందర్శించిన జగన్ దంపతులు

విజయవాడ,మే30(: విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నిర్మల్ హృదయ్ భవన్‌ను సీఎం వైయస్.జగన్, వైయస్. భారతి దంపతులు సందర్శించారు..నిర్మల్ హృదయ్‌లో నూతనంగా నిర్మించిన హోమ్ ఫర్ సిక్ అండ్ డైయింగ్ డెస్టిట్యూట్స్ భవనాన్ని జగన్ ప్రారంభించారు. నిర్మల్ హృదయ్‌లో దివ్యాంగులు, అనాధ పిల్లలు, వృద్ధులతో ముఖ్యమంత్రి వైయస్.జగన్, భారతి దంపతులు ముచ్చటించారు. సిఎం దంపతులకు ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు, తదితరులు స్వాగతం పలికారు. నిర్మల్ హృదయ్ భవన్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలతో సిఎం దంపతులు దాదాపు 30 నిముషాలపాటు ముచ్చటించారు. అక్కడున్న మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి దంపతులు నివాళులర్పించారు. అక్కడే నూతనంగా నిర్మించిన భవనాన్ని పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం తిరిగి తాడేపల్లి నివాసానికి సిఎం జగన్ వెళ్లిపోయారు.



# ఎపిలో మరోమారు ముందస్తు గానం

**ముందే సర్దుకుంటున్నారని దుమారం**
**తెలంగాణతో పాటు ఎన్నికలకు వెళతారన్న ప్రచారం**
**7న కేబినేట్ భేటీలో స్పష్టత వస్తుందంటూ ఊహాగానాలు**





అమరావతి,మే30): ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ల కాలాన్ని పూర్తి చేసుకుని ఐదో ఏట అడుగు పెట్టింది. వచ్చే ఏడు సార్వత్రిక ఎన్నికలతో పాటే ఎపిలో ఎన్నికలకు సిద్దం అవుతున్నారు. టార్గెట్ 175 అన్న నినాదంతో జగన్ రాజకీయ నేతలకు ఉత్సాహం కల్పిస్తున్నారు. ఇటీవలే ఢిల్లీ పర్యటన పూ÷–తి చేసుకుని వచ్చిన జగన్ మళ్లీ రొటీన్ కార్యక్రమాలతో బిజీ కాబోతున్నారు. వచ్చేనెల 7న కేబినేట్ భేటీ కూడా ఉంది. అయితే అప్పుడే మళ్లీ ముందస్తు అంటూ ప్రచారాలను సాగిస్తున్నారు. ప్రధానంగా మహానాడు పూర్తిచేసుకున్న టిడిపి సమరోత్సాహంలో ఈ వ్యాఖ్యలు చేస్తున్నది. సిఎం తన ఢిల్లీ పర్యటనలో మొదటి రోజు నీతి ఆయోగ్ సమావేశం, రెండో రోజు పార్లమెంట్ భవన ప్రారంభోత్సవలో పాల్గొన్నారు. మూడో రోజు సోమవారం ఆయన అధికారికంగా ఏ కార్యక్రమాల్లో పాల్గొన్నారో స్పష్టత లేదు కానీ.. ప్రభుత్వ వర్గాల నుంచి ఏడో తేదీన కేబినెట్ భేటీ అనే సమావేశం అనే సమాచారం మాత్రం బయటకు వచ్చింది. సీఎం జగన్ ఢిల్లీలో ఉన్న సమయంలోనే హడావుడిగా కేబినెట్ భేటీ ఏర్పాటు చేయడంతో కీలక నిర్ణయాలు తీసుకుంటారన్న ప్రచారం ప్రారంభమ యింది. కీలక నిర్ణయాలు అంటే.. పథ కాల గురించి.. వాటి అమలు గురించి ఇప్పటికి ఏ నిర్ణయం తీసుకున్నా కీలకం కాదు. కీలక నిర్ణయమంటే ముందస్తు ఎన్నికలేనని ప్రచారం. ప్రభుత్వం ముందస్తుకు వెళ్లడానికి చాలా కారణాలు ఉన్నాయి. అందులో ఒకటి ఆర్థిక పరిస్థితులు. కేంద్రం ఇచ్చిన అప్పుల పరిమితి ఆరు నెలల వరకే వస్తుంది. ఆ తర్వాత కష్టం. నిధుల సమీకరణ ఇబ్బంది అవుంది. ఈ ఆరు నెలల పాటు పథకాలన్నీ అమలు చేయడానికి కావాల్సిన నిధులు ఇప్పుడు అందుబాటు లో ఉన్నాయి. అదే సమయంలో విపక్షాలు ప్రజల్లోకి వెళుతున్నాయి. మహానాడులో అనూహ్యంగా ఆరు పథకాలను చంద్రబాబు ప్రకటించడంతో ఎన్నికల వాతావరణం వచ్చేసినట్లయింది. అయితే పొత్తులు ఇతర విషయాల్లో విపక్షాలు ముందడుగు వేయలేదు. వారు సన్నాహాలు పూర్తి చేయక ముందే ఎన్నికలు పూర్తి చేస్తే మేలని జగన్ భావిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయంటున్నారు. ముందస్తుకు వెళ్తారా లేదా అన్నదానిపై ఏడో తేదీన కేబినెట్ భేటీలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం ఏపీ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇందు కోసం సమీక్షలు చేస్తోంది.

# సంపాదకీయం

బుధవారం 31-05-2023

## మండుతున్న భూగోళం

వచ్చే ఐదేళ్ల పాటు భూగోళం అగ్ని గుండంలా భగ్గుమంటుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించడం ఆందోళన కలిగిస్తోంది. అలాగే వచ్చే ఐదేళ్లలో 2028 నాటికి ఏదో ఒక సంవత్సరం అత్యంత అసాధారణ వేడి సంవత్సరంగా రికార్డుకెక్కుతుందని, మిగతా మూడు సంవత్సరాల్లోని రెండు సంవత్సరాల్లో ఒక సంవత్సరం కీలకమైన భూతాప పరిధి 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ స్థాయి దాటే ప్రమాదం కనిపిస్తోందని ప్రపంచ వాతావరణ సంస్థ తాజాగా అంచనా వేసింది. పారిశ్రామిక విప్లవం నాటి సగటు ఉష్ణోగ్రత కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ దాటకుండా జాగ్రత్త పడాలని 196 దేశాలు లక్షంగా పెట్టుకున్నా ఈసారి మండుతున్న ఎండలను చూస్తుంటే భయాందోళనలు కలుగుతున్నాయి. 2030 లోపుగానే 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ పరిధి దాటిపోవచ్చునేమో అన్న భయం శాస్త్రవేత్తల్లో కలుగుతోంది. ముఖ్యంగా ఈ మే నెలలో ఎదురైన ఉ ష్ణోగ్రతలను పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాల్లో 44.2 డిగ్రీల నుంచి 46 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు గత పది రోజులుగా నమోదవుతున్నాయి. ఈ వేడిమికి భూతాపం, ఎల్‌నినో ప్రధాన కారణాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అసాధారణ ఉష్ణోగ్రతల కారణంగా భారత్‌లో ఏటా దాదాపు 84 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి మూడేళ్లకు ఏప్రిల్ మే నెల మధ్యకాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం చూస్తున్నాం. 19902019 మధ్య వేసవి కాలంలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఉష్ణోగ్రతలు 0.6 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 9 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగాయి. అయితే 2021 2050 మధ్యకాలంలో వంద జిల్లాల్లో 2.3 నుంచి 6 డిగ్రీలసెంటిగ్రేడ్ వరకు ,465 జిల్లాల్లో 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 2 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. గ్రామాల్లో కన్నా పట్టణ ప్రాంతాల్లో 4 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 12 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈలోగా తేమ తీవ్రతరమై ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అనేక పట్టణాల్లో 32 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 43 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటి ఉ ష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మైదాన ప్రాంతాల్లో 40 డిగ్రీల సెంటిగ్రేడ్, కొండ ప్రాంతాల్లో 30 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటితే వడగాడ్పులుగా పరిగణిస్తారు. ఉత్తర ఈశాన్య రాష్ట్రాల్లో ఏప్రిల్ 18న అత్యధికంగా 44 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యా యి. ఏప్రిల్ 16న ఒక్కరోజులోనే ముంబైలో వడదెబ్బకు 13 మంది మృతి చెందారు. 60 మంది అస్వస్థులయ్యారు. దైనందిన జీవితాలపై వడగాడ్పులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కొన్ని గంటలైనా ఆరుబయలు ప్రాంతాల్లో పనిచేయలేకపోతున్నారు. ఈ విధంగా వడగాడ్పుల వల్ల 2030 నాటికి దేశంలో 5.8 శాతం వరకు పనిగంటలు తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. 2022 ఏప్రిల్‌లో రికార్డ్ స్థాయిలో అసాధారణ ఉష్ణోగ్రతలు ఎన్నో అనర్థాలను తెచ్చిపెట్టాయి. దాదాపు 90 శాతం మంది తమ మనుగడ సరిగ్గా సాగక, ఆదాయం కోల్పోయి, దారిద్ర్య పరిస్థితుల్లో ఆకలి మంటలకు గురయ్యారని నివేదికలు చెబుతున్నాయి. గర్భస్థ శిశువులపై కూడా వడగాడ్పులు విపరీత ప్రభావం చూపాయి. పుట్టకుండానే తల్లికడుపులోనే కన్నుమూసిన సంఘటనలు ఎన్నో ఉన్నా యి. 122 సంవత్సరాల తరువాత అత్యంత వేడి సంవత్సరంగా 2022 రికార్డు కెక్కింది. మళ్లీ ఈ ఏడాది 60 శాతం భారతం సాధారణ వేడి కన్నా రికార్డుస్థాయిలో వేడిని ఎదుర్కొంటోంది. 2010 మే నెలలో అహ్మదాబాద్ పశ్చిమభాగాన ఉష్ణోగ్రతలు 47.8 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటడంతో నవజాత శిశువులు 43 శాతం మంది ఆస్పత్రిపాలు కావలసి వచ్చిందదేశం మొత్తం మీద ఇక్కడ ఉష్ణకార్యాచరణ ప్రణాళికను ఆనాడు తయారు చేయవలసి వచ్చింది. అత్యవసర చర్యలు చేపట్టడంతో ఆనాడు వేలాది మందిని కాపాడగలిగారు. 2015లో వడగాడ్పుల వల్ల 2330 మంది ప్రాణాలు కోల్పోయారు. వడగాడ్పుల మరణాలను నివారించడానికి రాష్ట్రాలు తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆనాడు కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేయవలసి వచ్చింది. ఉష్ణకార్యాచరణ ప్రణాళిక సరిగ్గా అమలు కాకుంటే అత్యధిక వేడి వల్ల దేశంలో 2050 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక ప్రగతిని సాధించాలన్న లక్షం దెబ్బతింటుంది. ప్రాణాంతక ఉష్ణోగ్రతలకు భారత్ ఎంత వరకు బలహీనమవుతోందో కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఫలితంగా వాస్తవంగా బాధితులవుతున్నవారికి సరైన న్యాయం కానీ సాయం కానీ అందడం లేదు. మేలైన జీవనం కోసం ఏటా కొన్ని లక్షల మంది గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వలసపోతున్నారు. కానీ ఇక పట్టణాల్లో భరించలేని ఉష్ణోగ్రతలకు జనం ఉండలేకపోతున్నారు. ఉదాహరణకు ఢిల్లీలోని 32 మిలియన్ మంది 2022లో వడగాడ్పులకు నరకయాతన అనుభవించారు. వలస వచ్చే వారిలో అత్యధిక జనాభా మురికివాడల్లో నివసిస్తుంటారు. వీరికి తమ నివాసాల్లో ఎలాంటి చల్లదనం కలిగించే సదుపాయా లు ఉండవు. ఆరుబయలు ప్రాంతాల్లో, నిర్మాణాల్లో పనిచేసే కార్మికులు అత్యధిక వేడి వడగాడ్పులు భరించలేక ఏడాదికి 162 పని గంటలు కోల్పోతున్నారని ఓ అధ్యయనంలో వెల్లడైంది. కార్మిక శక్తిలో దాదాపు 50 శాతం తమ పనిగంటల్లో అత్యధిక వేడికి గురవుతున్నారు. సాధారణ రైతులు, నిర్మాణరంగ కార్మికులు, వీధుల్లో బండ్లపై అమ్ముకునే చిల్లర వ్యాపారులు తమ జీవనం సాగక అల్లాడిపోవలసి వస్తోంది. చండీగఢ్ నగరాన్ని మనం ఆదర్శంగా తీసుకోవచ్చు. అక్కడ వాతావరణానికి అనుకూలమైన అంశాలు ఎన్నో ఉన్నాయి. రెండు నదుల పరీవాహక ప్రాంతాల మధ్య కొండల దిగువ భాగాన ఈ నగరం విస్తరించింది. సిటీ మాస్టర్ ప్లాన్‌లో సహజమైన పచ్చదనానికి ప్రాధాన్యం ఇచ్చారు. నగరం చుట్టూ మామిడి తోటలు వేశారు. నగరానికి చల్లదనం కలిగించేలా సుఖనా సరస్సును సృష్టించేందుకు చిన్న నదికి ఆనకట్ట కట్టారు. పెద్దపెద్ద భవనాల చెంత చిన్న నీటి కొలనులను అభివృద్ధి చేశారు. ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటడమే కాకుండా ప్రతి ప్రాంతంలో పార్కులను ఏర్పాటు చేశారు. భారీగా అటవీ ప్రాంతాలను రిజర్వు చేశారు. వాతావరణానికి అనువైన నిర్మాణాలు జరిగేలా మట్టి ఇళ్లు వంటివి స్థానిక నిర్మాణాలకు నమూనాగా ఉంచారు. అయితే రానురాను ట్రాఫిక్ రద్దీ, వాతావరణ మార్పులు వంటివి నగరంపై భిన్నమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఏదేమైనా అంతర్లీన రూపకల్పన సూత్రాలు నగరానికి కొంతవరకు ఊరట కలిగిస్తున్నాయి.

## చారిత్రక విజయానికి నాలుగేళ్లు.

- నవ్యాంధ్రలో నవ శకానికి నాంది.
- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, బివై రామయ్యలు ప్రశంసించారు.



ఎమ్మిగనూరు మే 30 విభారె న్యూస్. ఎమ్మెల్యే స్వగృహం నందు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బివై. రామయ్య, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చారిత్రక విజయానికి నాలుగేళ్లు అయిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవసకానికి నాంది పలుకుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30న సీఎంగా ప్రమాణస్వీకారం 98.5 % హామీలను అమలు చేయడం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం అర్థాత ప్రమాణికంగా. వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాముల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి. గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల యొక్క గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటును చేసి (పరిపాలన వికేంద్రీకరణ.) సంస్కరణల ద్వారా విప్లవాత్మకమైనటు వంటి మార్పులతో సుపరిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రజల తరఫున అభినందనలతో, జగనన్న పాలనకు పునాది వేసిన విజయం. భారత దేశ చరిత్రలో నిలిచిపోయే విజయం. ప్రజాస్వామ్యం సాధించిన విజయం. వైసిపి పార్టీ విజయ దుందుభి మోగించిన శుభ సమయం. వైసిపి పార్టీ చారిత్రక విజయానికి నాలుగేళ్లు పూర్తయిన శుభ సందర్భముగా వైసిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు వైసీపీ అభిమానులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బివై. రామయ్య మాట్లాడుతూ మన ప్రభుత్వం, జగనన్న ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశంలో ఎక్కడ లేనివిధంగా కొత్త వెవస్త సచివాలయం వేవస్తా తెచ్చిన ఘనత వైఎస్ జగన్ ది లంచాలు లేకుండా నేరుగా ప్రజలకు సేవలు అందించే ప్రయత్నం సచివాలయంలో చేస్తున్నయి. ఒక్కపటి రాజకీయాలు ఇప్పటి రాజకీయాలు వేరు అని వైఎస్ జగన్ నిరూపించారు. పార్టీలకు సంబంధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. ఒకేసారి 35లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన చరిత్ర ఎవరికి లేదు. పేద విద్యార్థులకు అని రకాల సదుపాయాలు అందుబాటులో తెచ్చారు. సంపానుల విద్యను పేద విద్యార్థులకు అందించారు. డబ్బు ఉండే వారికి ఫ్యామిలీ డాక్టర్ ఉండేవారు, ఇప్పుడు పేద ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ల అందుబాటులో ఉంచారు. గ్రామాల అభవృద్ధి చేదుతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని వైఎస్ జగన్ నమ్మారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేశారు. ఎన్నికలకు వస్తున్నాయని మన ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. మహానాడులో అన్ని ఫ్రీ అని హామీలు ఇచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉండి ఇచ్చిన హామీలు ఎం చేశారు. ఏదో విధంగా సీఎం కావాలని, ఒంటరిగా పోటీ చేయలేక ప్రజల ముందుకు వస్తున్నారు. నువ్వే అనుకుంటే నీ కొడుకు కూడా అబద్ధాలు చెబుతున్నారు. అబద్దాల పార్టీగా మి పార్టీని మార్చుకో. ప్రజలు మీ మాయమాటలు నమ్మరు. అందరితో కలిసి అధికారంలోకి వచ్చి 6హామీలు కూడా అమలు చేయలేదు. వైఎస్ జగన్ ప్రజలు ఎం చెప్పాడో అన్ని హామీలు అమలు చేశారు. గడప గడపకు వెళ్ళినప్పుడు ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన 175 సీట్లు గెలుస్తాం. నాలుగు సంవత్సరాలలో నియోజవర్గం అన్ని గ్రామాల సమస్యలను పరిష్కరిస్తు వెళ్ళాం. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్, పట్టణ/మండల నాయకులు, ఎంపీపీ, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తన విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయండి

సీడ్ యాక్ట్ నిబంధనలను పటిష్టంగా అమలు పరచండి



నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-ఖరీఫ్ సీజన్ లో రైతులు నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండావిత్తన విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాల కట్టడిపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి లతో కలిసి వ్యవసాయ అధికారులు, డిఎస్పీలు, తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు విత్తన విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారి, పోలీసు, రెవెన్యూ అధికారులతో బృందాలు ఏర్పాటు చేసుకొని నకిలీ విత్తన విక్రయ కేంద్రాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి సీడ్ యాక్ట్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించి గత సంవత్సరం ఫిర్యాదులు వచ్చాయని ఈ ఏడాది పునరావృతం కాకుండా సంబంధిత మండల బృందాలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఏ ఒక్క ఫిర్యాదు వచ్చిన సంబందిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా పత్తి, మిరప విత్తనాల్లో నకిలీ విత్తనాలు వస్తున్నాయని సంబంధిత నకిలీ విత్తనాలు విక్రయించినట్లు వెల్లడైతే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రసాయన ఎరువులు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరల కన్నా మించి విక్రయించినట్లయితే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి చట్టప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసి వాస్తవ నివేదికలను అందజేయాలన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు ఎస్ఓపి ప్రకారం పకడ్బందీగా అమలుపరచేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను సూచించారు. జిల్లాలోని విత్తన విక్రయ కేంద్రాలు, ఎరువుల దుకాణాల జాబితా లను తమకు అందజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. రైతు వ్యవసాయాన్ని నమ్ముకొని పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమిస్తున్నాడని రైతు నష్టపోకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. రైతులు దున్నే సమయంలో నకిలీ విత్తనాల నుండి రైతులను కాపాడగలిగితే మంచి దిగుబడి సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల వ్యవసాయ శాఖ ఏ డిలు, మండల వ్యవసాయ అధికారులు, డీఎస్పీలు అన్ని మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోలీసుల బదిలీల ప్రక్రియను చేపట్టిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్.

కర్నూలు మే 30 విభారె న్యూస్. పోలీసుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేశామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ తెలిపారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్ లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, ఆయా విభాగాల్లో ఒకే చోట 5 సంవత్సరాలు పూర్తి చేస్తుకున్న కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ఉన్న పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సాధారణ బదిలీలలో భాగంగా పోలీసుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టారు. వివిధ పోలీస్ స్టేషన్ లు, ఆయా విభాగాలలోని ఖాళీల వివరాలను సులువుగా ఎంపిక చేసుకునే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు చేశారు. ఒక్కొక్కరిని పిలిచి ఇదివరకు పనిచేసిన సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్, స్వంత మండలం కాకుండా మిగిలిన పోలీస్ స్టేషన్ లలో ఉన్న ఖాళీల ఆధారంగా కాన్ఫరెన్సు హాల్ లో తెర పై చూపించి వారు కోరుకున్న చోటికి బదిలీ చేశారు. బదిలీల కౌన్సిలింగ్ కు మొత్తం 70 మందిని పిలిచారు. ఇందులో 68 మంది మాత్రమే కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. ( ఇందులో ముగ్గురు ఎఎస్సైలు, 18 మంది హెడ్ కానిస్టేబుల్స్, 47 మంది కానిస్టేబుల్స్)59 మంది పోలీసులకు బదిలీలు జరిగాయి. మిగిలిన 9 మందిని అనారోగ్య( మెడికల్) సమస్యల పై అదే పోలీసు స్టేషన్ లలో కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ బదిలీల ప్రక్రియలో డిపిఓ ఏఓ సురేష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ ప్రసాద్ పాల్గొన్నారు

## సిఐటియు53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండావిష్కరణలు



నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్లో నంద్యాల లారీ హమాలి యూనియన్, ఆర్టీసీ హమాలీ యూనియన్, టేక్కే మార్కెట్ యార్డ్ హమాలి యూనియన్, నూనెపల్లి హమాలి యూనియన్, నూనెపల్లి ఆటో వర్కర్స్ యూనియన్ ,రైల్వేగూడ్ షేడ్ ముటావర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి వెంకట లింగం, లు జెండావిష్కరణ. . ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్ నాయకులు సుబ్బారావు జైలాన్ , గోపాల్, సుబ్బరాయుడు ,రాజు, బలరాం, మాధవ, ఎల్లయ్య, ఆంజనేయులు, మధు,ఏసన్న,నరసింహా వీరితోపాటు 300 మందికి పైగా కార్మికులు పాల్గొనడం జరిగింది

## శ్రీశైలం మల్లన్న సేవలో మంత్రి హరీష్ రావు



నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేతమల్లికార్జునస్వామి అమ్మవార్లను దర్శించుకున్న తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు. శ్రీస్వామి అమ్మవారి దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్న తెలంగాణ మంత్రి హరీష్ రావుకు ఆలయ అర్చకులు,అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకొన్నారు. దర్శనంతరం అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో మంత్రి హరీష్ రావుకు ఆలయ అర్చకులు,వేదపండితులు ఆశీర్వచన చేసి శ్రీస్వామి అమ్మవార్ల లడ్డులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున నిత్య అన్నదాన సత్రమును ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఆహ్వానించిన వారిలో ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి చారిత్రక విజయానికి నాలుగేళ్లు.

- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైసిపి శ్రేణులు.

ఎమ్మిగనూరు మే 30 విభారె న్యూస్. ఆంధ్ర రాష్ట్ర 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని నేటితో సరిగ్గా నాలుగేళ్లు పూర్తయిన శుభ సందర్భముగా మంగళవారం పట్టణంలో వైసీపీ, శ్రేణులు ప్రజాప్రతినిధులు వైసిపి అభిమానులతో జిల్లా అధ్యక్షుడు బివై. రామయ్య,నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ సర్కిల్ నందు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లుతు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రేడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, ఎంపీపీ, మండల యూత్ నాయకులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కమాన్ పూర్ లో ఘనంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కమాన్ పూర్ మే 30, (న్యూస్ పల్స్)ఈ రోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఏఐసీసీ సెక్రెటరీ మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం వేడుకలు కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయములో కేక్ కటింగ్ చేసి అనంతరం కమాన్ పూర్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పండ్ల పంపిణీ చేశిన కాంగ్రెస్ నాయకులు.అనంతరనీ యూత్ కాంగ్రెస్ అధ్వర్యములో చత్రపతి శివాజీ యువసేన వారు ఏర్పా?టు చేసిన అంబలి కేంద్రాన్ని శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా అంబలి పంపిణీ చేశారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు కుమారుడిగా శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి తండ్రి బాటలో పయనిస్తూ ఆయన వారి ఆశయ సాధనలో భాగంగా తండ్రి చెప్పిన మాటలను స్మరించుకుంటూ ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి ప్రజా శ్రేయస్సు కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి మంథని ప్రజల సేవకు పరిమితమైన నాయకుడు మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అని అన్నారు.ఈ ప్రాంత బిడ్డగా ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి ఒప్పించి ఈ ప్రాంత ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ను అందించిన నేత మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు.పేద ప్రజల ఆకలి తెలిసిన నేతగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా అమ్మ హస్తం రూ 185 పథకం రూపకల్పన చేసి శ్రీధర బాబు ప్రవేశ పెట్టారు.గల్ఫ్ మరియు ప్రవాసభారతీయుల క్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా నూతన వెబ్ పోర్టల్ రూపకల్పనను శ్రీధర్ బాబు ప్రతిపాదించరు విద్యార్థుల క్షేమం కోసం వారి ఆరోగ్యం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మధ్యాహ్న భోజన పథకం రూపకల్పనలో భాగస్వామి అయిన నేత శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు.చిన్నారుల క్షేమం కోసం వారి భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా బంగారుతల్లి పథకం రూపకల్పనలో భాగస్వామ్య మైన నాయకుడు శ్రీధర్ బాబు అని అన్నారు.మంథని నియోజకవర్గంలో చదువులకు పెద్దపీట వేసిన నాయకుడు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు అందులో భాగంగా మంథని జెఎన్ టి యు, కృషి విజ్ఞాన కేంద్రం, కాటారం లో పాలిటెక్నిక్ కళాశాల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎ నియోజకవర్గంలో కూడా నియోజవర్గం లో 2 డిగ్రీ కళాశాలలు ఉన్న దాఖలాలు లేవు కానీ మంథని లో మాత్రం రెండు కళాశాలలు తెచ్చిన ఘనత శ్రీధర్ బాబు ది అని పేర్కొన్నారు.ప్రతి మండలానికి ఇంగ్లీష్ మీడియం తో కూడిన ఆదర్శ పాఠశాలలు ఏడు మండలాలలో జూనియర్ కళాశాలలు మహదేవ్పూర్ మహాముత్తారం

మండలంలో కస్తూర్బా పాఠశాలలు ప్రతి మండలంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు కాటారం లో ఐటిఐ కళాశాల శ్రీధర్ బాబు నాయకత్వంలో నిర్మించబడ్డాయి అని గుర్తు చేశారుమారుమూల మంథని ప్రాంతంలో దళిత బలహీన వర్గాల ఇండ్లలో సైతం విద్యాకుసుమాలు విరబూసేనా కృషి చేసిన మహానుభావుడు మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారుకార్యక్రమంలో రంగు సత్యనారాయణ గౌడ్, భూనీపెల్లి రాజయ్య, ఆకుల ఓదేలు, కటకం నారాయణ తొగరి అశోక్ అన్నపూర్ణ, శేవ్వ శంకరయ్య, లింగాల కుమార్ కొంతనీ శ్రీనివాస్ సయ్యద్ ఈక్బాల్, శ్రీమూర్తి ,అబ్దుల్ రఫీక్,పెండ్యాల రాజు, ,ఎండీ అప్సర్, ముస్తాక్ రహీం ఇక్బాల్ కుక్క రవి, కోల నర్సగౌడ్, గడ్డం శ్రీను, సుమన్ సత్యం యూసుఫ్ లల్లు ,హైమడ్ , ఇరుగురాల శేకర్, నునెటి మల్లికార్జున, చొప్పరి శేకర్, హర్ష ఎల్లయ్య మూదం కొమరయ్య గాజుల శ్రీనివాస్ మామిడి రాజు మనోహర్ ,అంజి,బిల్లా వెంకటేష్ , కుషన రవి,చట్ల రాయమల్లు,రాజు,ఇరుగురాళ్ల రాజు, పల్లె కనకయ్య ,సాగర్ల కొమురయ్య ,ఆకనపల్లి సుధాకర్ కుమ్మరి సాయి, వంగల విజయ్ పిడుగు మణికంఠ సిలారపు కొమురయ్య, తదితరులు ఉన్నారు

# ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి మే 30, (న్యూస్ పల్స్) వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన ఎస్పీ కార్యాలయానని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజనికుమార్ తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ వందేళ్ల ప్రణాళికతో తెలంగాణ అభివృద్ధి చెందింది. ముఖ్యమంత్రి కేసీఆర్ దీనికి మార్గదర్శి. దేశంలోని మరే రాష్ట్రంలోనూ తెలంగాణ తరహా సచివాలయాలు లేవు. ఇతర రాష్ట్రాల సచివాలయాలు కూడా తెలంగాణ కలెక్టరేట్ల మాదిరిగా లేవని ఐఏఎస్, ఐపీఎస్ లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రాజెక్టులు కట్టినా, జల, ధర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ కట్టినా, రహదారులు వేసినా, కొత్త విద్యాలయాలు పెట్టినా, విశ్వవిద్యాలయాలు పెట్టినా, వ్యవసాయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసినా భావితరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని చేసిందేనని అన్నారు. ఈ రోజు సర్వాంగ సుందరంగా కట్టిన ఎస్పీ



కార్యాలయం చూస్తే ఎంతో సంతోషం అనిపిస్తున్నది. నూతన కార్యాలయం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి. వనపర్తి రాజభవనం మరమ్మతుకు ప్రతిపాదనలు పెట్టాం. త్వరలోనే ఆ పనిని చేపడతాం. ఇప్పుడు ఎస్పీ కార్యాలయం ఆ రాజభవనం మాదిరిగానే ఉన్నది. 250 ఎకరాలలో వనపర్తిలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు ఒకచోటే ఏర్పాటయ్యాయి. చుట్టూ ఉన్న కొండలు, అటవీప్రాంతంతో ఈ ప్రాంతం ఎంతో సుందరంగా కనిపిస్తున్నది. మెడికల్ కళాశాలను చూసి అక్కడి వైద్య విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తంచేశారు. హోంమంత్రి కుటుంబానిది హైదరాబాద్ లో తొలి డైరీ. వారిని చూసి నేను 100 బర్రెలతో వనపర్తిలో డైరీ ఏర్పాటు చేశాను. మహమూద్ అలీ హర్యాన వచ్చి దగ్గరుండి పరిశీలించి బర్రెలు ఇప్పించారు. హైదరాబాద్ కు, వనపర్తికి ఉన్న పాల ధరల తేడా మూలంగా ఇబ్బందులు వస్తాయేమో అని ముందే హెచ్చరించారు. ఐదేళ్లు డైరీ నడిపి రూ.40 లక్షలు నష్టపోయానని మంత్రి అన్నారు.

# విసీ ఛాంబర్ ను ముట్టడించిన విద్యార్థి సంఘాలు

నిజామాబాద్ మే 30, (న్యూస్ పల్స్) నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి నియోజకవర్గం లోని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు విసీ ఛాంబర్ ముట్టడించారు. యూనివర్సిటీలో జరుగుతున్న ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరులో యూనివర్సిటీని నాశనం చేయవద్దని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసారు.. విసి చాంబర్ ముందు విద్యార్థుల బైఠాయించారు. వీ సీ వర్సెస్ రిజిస్టర్ గా పోరు మారింది. తెలంగాణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ వర్సెస్ విసి అన్న చందనంగా రిజిస్టర్ పోస్ట్ మారింది. దీనికోసం ఇటు రిజిస్టర్ ఇటు పాలకమండలి ఇద్దరు కూడా పట్టువేయడం లేదు. విసి తాను చెప్పిన వాళ్లే రిజిస్టర్ గా ఉండాలని భీష్మించుకోవడం ఒక రకంగా యూనివర్సిటీని పూర్తిగా నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నట్టుగా విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బిసి పాలకమండలి ఇద్దరు కూడా తమ పంతాలకు పోకుండా యూనివర్సిటీని రక్షించాలని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఈప్రాంత ప్రజలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా

-చెక్ డ్యాములను నిర్మించి మానేరు నీటిని ఒడిసిపట్టుతున్నం
-వృధా నీటిని వినియోగంలోకి తేవాలనే ఆలోచన చేయలే
-జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని మే 30, (న్యూస్ పల్స్)మానేరు నీరు వృధాపోకుండా చెక్డ్యాంల ద్వారా ఒడిసిపట్టి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పెద్దపెల్లి జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధుకర్ అన్నారు.మంథని మండలం అడవిసోమన్పల్లి సమీపంలోని మానేరు నదిలో నిర్మించిన చెక్డ్యాంను ఆయన మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయాల పేరుతో రాజకీయాల్లోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే తండ్రి ఆశయాలేంటోచెప్పడం లేదనన్నారు. ఆనాడు తండ్రి, ఈనాడు తనయుడు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. మంథని నియోజకవర్గాన్ని ఆనుకుని గోదావరి, మానేరు నదులు ప్రవహిస్తున్నా వృధాగా పోయే నీటిని వినియోగంలోకి తీసుకురావాలని ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ప్రజాప్రతినిధిగా ఎన్నికై అడవిసోమన్పల్లి సమీపంలో చెక్ డ్యాం నిర్మించుకున్నామని, ఖమ్మంపల్లి మానేరుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, ఓడేడ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని, అలాగే ఓదాల, గోపాల్పూర్, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ వద్ద మానేరుపై చెక్డ్యాం నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. చెక్డ్యాంలతో భూగర్భజలాలు పెరిగి వ్యవసాయం చేసే రైతులకు ఎంతోఉపయోగపడుతున్నాయని ఆయన చెప్పారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వాళ్లుప్రజాప్రతినిదిగా అయితే ఈ ప్రాంతంపై చిత్తశుద్ధితో పనిచేస్తారని, ఇందుకు అడవిసోమన్పల్లి చెక్డ్యాం నిదర్శనమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వాడుకుని అభివృద్ధి చెందాల్సిన ఈప్రాంత ప్రజలను ఎన్నికల సమయంలో మాయమాటలకు ఓట్లు వేసి వెూనపోతున్నారని, మళ్లీ మోసపోకుండా వారిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నదే తన ప్రయత్నం అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్పార్టీ గెలిచిందని మంథని నియోజకవర్గంలో సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే కాటారం సెంటర్లో నిలబడి నేషనల్ హైవేను తానే తీసుకువచ్చానని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనిమిది లైన్లరోడ్ తీసుకురావాలని మాట్లాడితీరు విడ్డూరంగా ఉందన్నారు. మహదేవ్పూర్ నుంచి భూపాలపల్లి వరకు 2017లో నేషనల్ హైవే మంజూరైతే 2018లో టెండర్లు పూర్తయి 2020లో రోడ్డు నిర్మాణం పూర్తయిందని, ఆ సమయంలో అధికారంలో లేని ఎమ్మెల్యే నేషనల్ హైవే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏనాడు ఈ ప్రాంత ప్రజల ఆకలి తీర్చాలని, అంటరానితనాన్నినిర్మూలించాలని ఆలోచన చేయలేదని విమర్శించారు. 75ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత అగ్రబాగాన పరిపాలన చేసిన దుద్దిళ్ల కుటుంబం ఇప్పటి వరకు మంథని అంబేద్కర్నగర్లో ఏ ఇంటిలో బ్రాహ్మణులతో పురోహితం చేయించి గౌరవించిన సందర్భాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచన చేసి మన ఓట్లతో అధికారంలోకి వచ్చి మన ఆకలి తీర్చని వాళ్లు ఎవరో గమనించాలని ఆయన స్పష్టం చేశారు.

# ఫోన్ కోసం రిజర్వాయర్ తోడిన ఘటన.. ఆ నీళ్లకు డబ్బులు వసూలు చేయండి..!

భోపాల్: ఖరీదైన ఫోన్ కోసం ఓ అధికారి రిజర్వాయర్లోని 21 లక్షల లీటర్ల నీటిని తోడిన ఘటన గుర్తుంది కదా..! అతడిపై ఛత్తీస్గఢ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.ఇప్పటికే సస్పెన్షన్ వేటు వేసింది. అలాగే వృథా చేసిన నీటికి అతడి జీతం నుంచి డబ్బులు వసూలు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.రాజేశ్ విశ్వాస్ అనే వ్యక్తి ఛత్తీస్గఢ్కు చెందిన కాంకేర్ జిల్లాలో ఫుడ్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్నారు. అతడు ఇటీవల స్థానికంగా ఉన్న ఖేర్కట్టా డ్యామ్సందర్శనకు వచ్చిన సమయంలో సెల్ఫీ తీసుకుంటుండగా స్మార్ట్ఫోన్ అక్కడి ఓవర్ ఫ్లో ట్యాంక్ నీటిలో పడిపోయింది. రూ.లక్ష ఖరీదైన ఫోన్ కావడం, అందులో అధికారిక సమాచారం ఉందని తెలపడంతో దాన్ని కనిపెట్టేందుకు తొలుత స్థానిక ఈతగాళ్లను రంగంలోకి దించారు. 15 అడుగుల లోతైన నీళ్లలో వారు ఎంత వెతికినా ఫలితం లేకపోయింది.దీంతో ఈ విషయంపై జలవనరుల విభాగం అధికారికి మౌఖికంగా సమాచారం ఇచ్చిన ఆ అధికారి.. రెండు భారీ మోటార్లతో నీళ్లను ఖాళీ చేయించడం ప్రారంభించారు. గత సోమవారం సాయంత్రం నుంచి గురువారం వరకు మూడు రోజుల్లో దాదాపు 41 లక్షల లీటర్ల నీళ్లను బయటకు తోడేశారు. ఈ నీటితో 1500 ఎకరాల సాగునీటి అవసరాలు తీరతాయని తెలుస్తోంది. ఒకవైపు ప్రజలు నీటి ట్యాంకర్లపై ఆధారపడుతుంటే.. ఈ స్థాయిలో నీటి వృథాపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో చర్యలు చేపట్టిన అధికారులు విశ్వాస్పై సస్పెన్షన్ వేటు వేశారు.అలాగే ఆ అధికారి నుంచి డబ్బు వసూలుచేసే విషయమై ఇంద్రావతి ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజినీర్.. జలవనరుల శాఖ ఎస్డీవో రాంలాల్ ధివర్(నీరు తోడేందుకు విశ్వాస్కు మౌఖికంగా అనుమతి ఇచ్చిన అధికారి)కు లేఖ రాశారు. ఆ రిజర్వాయర్ నీరు వ్యవసాయానికి, వేసవిలో ఇతర అవసరాలకు వినియోగిస్తారు. రాష్ట్ర ప్రజల అవసరాలకు వినియోగించే నీటిని వృథా చేసినందుకు.. దానికి విలువ కట్టి, ఎందుకు వసూలు చేయకూడదని ప్రశ్నించారు. దీనిపై వివరణ కోరారు. ఇదిలా ఉంటే.. ఆ ఫోన్ను బయటకు తీసేందుకు కొంత మేర నీళ్లను తోడేందుకే అనుమతి ఇచ్చామని, కానీ.. చాలా ఎక్కువే ఖాళీ చేశారని జలవనరుల విభాగం అధికారి ఇదివరకు వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఫోన్ను బయటకు తీసినప్పటికీ.. అది మూడు రోజుల పాటు నీటిలో ఉండేసరికి పనిచేయడం లేదని తెలిసింది.





# పెట్రో ధరల పెంపును కేంద్రం మాయోపాయంతో దాస్తోంది: చిదంబరం



న్యూఢిల్లీ: నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కారుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పీ చిదంబరం మరోసారి విమర్శలు గుప్పించారు. కేంద్రం ఇంధనంపై పన్నులను పెంచుతూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నదని ఆరోపించారు. ప్రజల ఖర్చు పెరిగేలా చేసి కేంద్రం లాభాలు వెనకేసుకుంటున్నదని ఆయన మండిపడ్డారు.కేంద్రం ఇంధనంపై పన్నులను పెంచడంతో ఇంధన ధరలు పెరుగుతున్నాయని, దాంతో చివరికి వినియోగదారుడి జేబుకే చిల్లు పడుతోందని చిదంబరం చెప్పారు. ఇంధన ధరల పెంపు బయటికి కనిపించకుండా పన్నుల భారం మోపుతూ కేంద్రం ప్రజలను దోచుకుంటోందని, మాయోపాయంతో పెట్రో ధరల పెంపును దాస్తున్నదని ఆయన విమర్శించారు.రష్యా ? ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు ముడి చమురు ధరలు పెరిగాయని, ఆ సాకు చూపుతూ దేశంలో ఇంధన ధరలు పెంచారని చిదంబరం చెప్పారు. ఆ తర్వాత ముడి చమురు ధరలు దిగొచ్చినా ఆ ప్రయోజనాలను ప్రజలకు బదిలీ చేయలేదని ఆయన మండిపడ్డారు.

# చెరువును కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్స్ లు

మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డోర్నకల్ మండలం కొరివి మండలం బలపాల గ్రామంలో మరియు మరిపెడ మండలం దంతాలపల్లి మండలం పలు గ్రామాలలో రియాల్ట్ బరితెగిస్తున్నారు తల్లావుకల్ విలేజ్ లోని మైసమ్మ చెరువును కొందరు మట్టి పోసి లెవెల్ చేసి అమ్ముకొని ఫెన్సింగ్ వేశారు.మరోపక్క చెరువు కాలువలను పూడ్చివేసి చేలలో కలిపేసుకుంటున్నారు.చెరువు మత్తడి,తూము ధ్వంసం చేసి చెరువులో నీళు నిలువకుండా చేస్తున్నారని గ్రామస్తులు కొందరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో మరిపెడ తాసిల్దార్ రాంప్రసాద్,ఇరిగేషన్ ఆఫీసర్లు సంజీవ,నరేందర్ లు చెరువులు పరిశీలించి నిజమేనని నిర్ధారించారు.మైసమ్మ చెరువు 27 ఎకరాల విస్తీర్ణంలో సర్వేనెంబర్ 64 లో వ్యాపించి ఉన్నదని,వర్షాలు వచ్చినప్పుడు నీళ్లు నిలిచే ప్రాంతం మొత్తం చెరువు కిందికే వస్తుందని,కొంతమంది వ్యక్తులకు ప్రైవేట్ పట్టాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసుకోవాలి కానీ చెరువును పూడ్చడం,ఫెన్సింగ్ వేయడం,రియల్ ఎస్టేట్ అవసరాలకు వాడడం కుదరదని తేల్చి చెప్పారు.

# పశ్చిమ దేశాలను కాదని.. పుతిన్‌కు అండగా దక్షిణాఫ్రికా..!



కేప్‌టౌన్: అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీసీ) నుంచి అరెస్ట్ వారెంట్‌ను ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌విషయంలో దక్షిణాఫ్రికా కీలక నిర్ణయం తీసుకుంది.తన దేశంలో పుతిన్‌ను అరెస్టు చేయకుండా దౌత్యపరమైన రక్షణ ఇచ్చింది. ఈ ఏడాది ఆగస్టులో జరగబోయే బ్రిక్స్ సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ క్రమంలో పుతిన్‌తో పాటు ఆ దేశ ప్రతినిధులకు ఈ రక్షణ కల్పించింది.గత ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యాసైనిక చర్యను ప్రారంభించింది. ఆ దురాక్రమణపై అంతర్జాతీయంగా వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. ఆ దాడిలో భాగంగా ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా అపహరించుకు పోయిందన్న ఆరోపణలపై మార్చిలో ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీనిని అప్పట్లోనే రష్యా తోసిపుచ్చింది.ఐసీసీ సభ్య దేశంగా.. పుతిన్ తమ దేశం వస్తే, దక్షిణాఫ్రికా అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం తాజా ప్రకటన విడుదల చేసింది. ఇదంతా సాధారణ ప్రక్రియలో భాగమని, తమ దేశంలో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు ఈ తరహా నోటీసులు జారీ చేస్తుంటామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బ్రిక్స్(ఃఖీఎఆ)లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా భాగం. ఈ ఏడాది బ్రిక్స్ సదస్సులకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తోంది. దీనిలో భాగంగా జూన్ 1-2 తేదీల్లో కేప్‌టౌన్‌లో బ్రిక్స్ మంత్రిత్వ స్థాయి సమావేశం జరగనుంది. ఆగస్టు 22-24 జొహాన్నెస్‌బర్గ్‌లో 15వ బ్రిక్స్ సదస్సు జరగనుంది.

# జగన్ ట్రాప్ లో చంద్రబాబు



రాజమండ్రి, మే 30, ఏపీలో నిన్న టీడీపీ మహానాడు సందర్భంగా రాజమండ్రిలో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోపై చర్చ జరుగుతోంది. గతంలో సంక్షేమం కంటే అభివృద్ధే మిన్నగా భావించిన చంద్రబాబు తన పాలనలో దానికే ప్రాధాన్యమిచ్చారు. అభివృద్ధి అంటే చంద్రబాబు పేరు గుర్తుకురావాలన్నట్లుగా తపించిన చంద్రబాబుకు 2019 ఎన్నికలు బొప్పి కట్టించాయి. దీంతో ఇప్పుడు ఆయన వైఎస్ జగన్ సంక్షేమ మంత్రానికి మరింత మసాలా జోడించి మినీ మ్యానిఫెస్టో ప్రకటించినట్లు అర్ధమవుతోంది. 2018లో కేంద్రంలో బీజేపీతో అధికారం పంచుకుంటున్న చంద్రబాబును ఎన్డీయేతో విడదీసేందుకు రాజకీయంగా వైసీపీ అధినేతగా ఉన్న జగన్ ఓ రాయి వేశారు. కేంద్రం విభజన హామీలు నెరవేర్చకున్నా టీడీపీ ఎందుకు ఇంకా ఎన్డీయేలో కొనసాగుతోందని ప్రశ్నించడం మొదలుపెట్టారు. దీంతో రాష్ట్రంలో అధికారంలో ఉంటూ, కేంద్రంలో రెండు మంత్రి పదవుల్లో కొనసాగుతున్న టీడీపీపై ఒత్తిడి అమాంతం పెరిగిపోయింది. ఇది కాస్తా అంతకంతకూ పెరిగి చివరకు బీజేపీతో పొత్తుకు, ఎన్డీయేలో భాగస్వామ్యానికి, కేంద్రమంత్రి పదవులకు గుడ్ బై చెప్పేసిన టీడీపీ.. ధర్మపోరాటం పేరుతో అభాసుపాలైంది. ఇప్పుడు చంద్రబాబు నిన్న రాజమండ్రిలో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను గమనిస్తే వైసీపీ కన్నా ఎక్కువ సంక్షేమం అమలు చేస్తామనే నమ్మకం కల్పించాలనే ప్రయత్నం కనిపించింది. అయితే సంక్షేమం విషయంలో చంద్రబాబుకు ఉన్న పేలవ రికార్డు ఈ మినీ మ్యానిఫెస్టోను జనాల్లోకి ఏ మేరకు తీసుకెళ్తుందన్నది కాలమే చెప్పాలి. అయితే చంద్రబాబు తన సొంత విధానం కంటే సంక్షేమం విషయంలో జగన్ ను ఫాలో అవ్వాలని భావిస్తుండటం చూస్తుంటే ఆయన తాజా పరిస్థితి అర్థమవుతోంది. గతంలో ప్రత్యేక హోదా పేరుతో జగన్ మొదలుపెట్టిన వాదన ట్రాప్ లో పడి అధికారం కోల్పోవడమే కాకుండా బీజేపీకి బద్ధశత్రువుగా మారిపోయిన చంద్రబాబు.. ఇప్పుడు సంక్షేమం విషయంలో తామే మెరుగు అని చెప్పుకునేందుకు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో కూడా ఆ విషయంలో జగన్ ను అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. తద్వారా మరోసారి జగన్ ట్రాప్ లో పడి జనంలో పలుచన అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తగ్గిన గులాబీ దూకుడు

గుంటూరు, మే 30, ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ఎస్ హడావుడి తగ్గిందా? రాష్ట్రంలో రాజకీయాలను పూర్తిగా వదిలేసిందా? రాష్ట్రంలో పార్టీ విస్తరణ ఆపరేషన్ ఆగిందా? అంటే అవుననే సమాధానమే రాష్ట్ర రాజకీయ వర్గాల నుండి వినిపిస్తోంది. అప్పట్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన హడావుడి అంత ఇంత కాదు. ఏకంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కొనకున్నా.. కొన్నంతా పని చేశారు. అయితే ఇప్పుడు భారత రాష్ట్ర సమితి పేరుతో కేసీఆర్ చేసిన హడావుడి కాస్తా నెమ్మదించినట్లు కనిపిస్తోంది. మహారాష్ట్రలో పార్టీ విస్తరణపై ఏదో మొక్కుబడి పనులు చేస్తున్నా, ఏపీలో మాత్రం రాజకీయాలను పూర్తిగా వదిలేశారని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఏపీలో పార్టీ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం రాష్ట్ర నాయకుల్లో సన్నగిల్లుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మహారాష్ట్రలో సీఎం కేసీఆర్ ఇప్పటికే మూడు సభలు నిర్వహించారు. అక్కడి నుంచి ప్రతి రోజూ కొంతమందిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి పార్టీ కండువా కప్పుతూ ఫొటోలకు పోజులిస్తున్నారు. అంతకుముందు పలువురు ఆంధ్రప్రదేశ్ నేతలను చేర్చుకుని, అక్కడ పార్టీని భారీగా విస్తరిస్తామని ప్రకటించారు. ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షునిగా తోట చంద్రశేఖర్‌ను నియమించారు. విశాఖపట్నంలో సభ నిర్వహిస్తామన్న బీఆర్ఎస్.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు కూడా.. పార్టీ విస్తరణ కోసం పని చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఏపీలో బీఆర్ఎస్ రాష్ట్ర శాఖ కార్యాలయాన్ని తోట చంద్రశేఖర్ ప్రారంభించిన సమయంలో ఆ పార్టీ చీఫ్ కేసీఆర్, తెలంగాణకు చెందిన నేతలు ఎవరూ కూడా హాజరు కాలేదు. ఏపీలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పార్టీ అగ్రనాయకులు ఎవరూ హాజరుకాకపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అటు తెలంగాణలోని పలు జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కొత్త ఆఫీసులను సీఎం కేసీఆరే స్వయంగా ప్రారంభించారు. ఆ సందర్భంగా బహిరంగ సభలను ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాలపై సెన్సెషనల్ వ్యాఖ్యలు చేశారు. భాష రాని మహారాష్ట్రకు వెళ్లి వరుస సభలు పెడుతున్న కేసీఆర్.. పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏపీలో బీఆర్ఎస్ నాయకులు స్తబ్దుగా ఉండటం వెనక అసలు మతలబు ఏంటనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏపీ ప్రజల పట్ల కేసీఆర్ చేసిన కామెంట్స్ గుర్తుకు వచ్చి వెనక్కి తగ్గుతున్నారని కొందరంటున్నారు.

# దోస్తీ...మేరా దోస్తీ...

## ఎవరికి ఎవరు

విజయవాడ,మే 30, ఏపీలో పొత్తు రాజకీయం పై క్లారిటీ వస్తోంది జగన్ వర్సస్ చంద్రబాబు రాజకీయ యుద్ధంలో ఎవరెటు వైపో స్పష్టత కనిపిస్తోంది. పవన్ కల్యాణ్ టీడీపీతో పాటుగా బీజేపీతో పొత్తు ఖాయమని ధీమాగా చెప్పారు. బీజేపీ ఒప్పుకోకుంటే ఒప్పిస్తామని చెప్పుకొచ్చారు. కానీ, ఢిల్లీ కేంద్రంగా సమీకరణాలు మారిపోతున్నాయి పొత్తు ప్రతిపాదన తరువాత బీజేపీ నాయకత్వం ఏపీ సీఎం జగన్ తో మరింత సఖ్యతగా కనిపిస్తోంది. మహానాడు సమయంలో అటు ఢిల్లీలో చోటు చేసుకున్న పరిణామాలతో పొత్తుల లెక్కలు మారిపోతున్నాయి. ఏపీలో పొత్తు రాజకీయం :ఏపీలో పొత్తు రాజకీయం ఢిల్లీ కేంద్రంగా సాగుతోంది. బీజేపీ నిర్ణయం పైన పొత్తుల వ్యవహారం ఆధారపడి ఉంది. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ నేతలు కూడా ఈ రెండు పార్టీలతో పొత్తుకు సిద్దంగా ఉందనే అభిప్రాయం కలిగింది. కర్ణాటకలో బీజేపీ ఓడిపోవటంతో తెలుగు రాష్ట్రాల్లో పొత్తుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందనే విశ్లేషణలు వినిపించాయి. కానీ, ఢిల్లీ నుంచి దీనికి భిన్నంగా సంకేతాలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ సుదర్ఘ కాలంగా కేంద్రం వద్ద అభ్యర్ధిస్తున్న అంశాలను ఈ మధ్య కాలంలో వేగంగా ఢిల్లీలో క్లియరెన్స్ లభిస్తోంది. అదే సమయంలో ముఖ్యమంత్రి జగన్ కు బీజేపీ పెద్దల వద్ద ప్రాధాన్యత పెరిగినట్లు స్పష్టంగా కనపిస్తోంది. సీఎం జగన్ కు ప్రాధాన్యత:నూతనంగా నిర్మించిన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి బీజేపీ ముఖ్యులు నుంచి ఏపీ సీఎం జగన్ కు ఆహ్వానం అందింది. అదే సమయంలో ప్రధాని పార్లమెంట్ ప్రారంభించటం పైన వివాదం మొదలైంది. ప్రతిపక్షాలు మూకుమ్మడిగా ఈ కార్యకరమాన్ని బహిష్కరించాలని నిర్ణయించాయి. ఈ సమయంలో సీఎం జగన్ చేసిన ట్వీట్ జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది. ప్రధాని మోదీని అభినందించారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరారు. సీఎం స్వయంగా పార్లమెంట్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. అమిత్ షాతో సహా కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. పార్లమెంట్ లో తొలి వరసులో జగన్ కు సీటు కేటాయించారు. ఇవన్నీ చూసిన తరువాత టీడీపీ, జనసేనకు బీజేపీ నేతలు ఏం సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారో స్పష్టత వచ్చింది. పవన్ చేతిలో నిర్ణయం:బీజేపీ తమతో కలిసి రాదని దాదాపు టీడీపీకి అర్దమైంది. మహానాడు సమయంలనే పార్టీలో ముఖ్య నేతల మధ్య ఢిల్లీ పరిణామాలపై చర్చ జరిగింది. సీఎంకు బీజేపీ మద్దతుగా నిలుస్తున్న సమయంలో టీడీపీ, జనసేన మాత్రమే పొత్తుతో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ తో పొత్తు లేదనే అంతిమ నిర్ణయానికి వస్తే వామపక్షాలను కలుపుకొని వెళ్లే ఛాన్స్ ఉంది. బీజేపీతో ప్రతిపాదన చేసింది పవన్ కావటంతో.. ఇప్పుడు పవన్ మరోసారి బీజేపీతో చర్చలు చేస్తారా..లేక..బీజేపీ వైఖరి కారణంగా ఇక టీడీపీతో కొనసాగాలని నిర్ణయిస్తారా అనేది ఇప్పుడు పవన్ నిర్ణయించాల్సి ఉంది. దీంతో..రానున్న కొద్ది రోజుల్లోనే బీజేపీతో పొత్తు కొనసాగింపు..టీడీపీతో అధికార పొత్తు పైన పవన్ నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. మరో వైపు ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని, జనసేన, బిజెపి పొత్తుతో ఏపీలో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఏదైనా చెబితే అది వారి సొంత అభిప్రాయం కింద పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పురోగతి లేక అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మారిందని.. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికే కట్టుబడి ఉందని తెలిపారు. పార్టీ విధానంలో మేమంతా పని చేస్తామన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకే కేంద్రం సహకారం అనే వాదనలో వాస్తవం లేదని కొట్టి పారేశారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనే కేంద్రం కోరుకుంటుందని, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ కారణాలతో ఆరోపణలు చేస్తున్నారని తప్పుబట్టారు. పేదల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని,పోలవరం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఖరి సరిగా లేదని వ్యాఖ్యానించారు. చేసిన పనులకు బిల్లులు పూర్తి గా ఇవ్వలేదన్నారు. మోడీ తొమ్మిదేళ్లలో పూర్తి పారదర్శకమైన పాలన అందిస్తున్నారని, మోడీ మంచి పాలన అందిస్తున్నారనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. 2024 ఎన్నికలలో దేశ వ్యాప్తంగా మోడీ హవాతో విజయం సాధిస్తామని,దేశ ఆర్థికాభివృద్ధి ఎంతో పెరిగిందని చెప్పారు.భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇతర దేశాల నుంచి కూడా తరలి వస్తున్నారని, సుస్థిరమైన ప్రభుత్వం, సమర్ధవంతంగా మోడీ పాలనే ఇందుకు కారణం అన్నారు. మహారాష్ట్రలో శివసేన బిజెపితోనే ఉందన్నారు. మమతా బెనర్జీ, కేసీఆర్ విధ్వంసకర విధానాలు అమలు చేస్తున్నారని కేంద్ర మంత్రి భగవంత్ ఖుబా మండిపడ్డారు.

# మళ్లీ వేడెక్కిన తాడిపత్రి

అనంతపురం, మే30, అనంతపురం జిల్లా తాడిపత్రి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్సెస్ జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య వార్ కొనసాగుతోంది. ఇక ఇదే సమయంలో తాజాగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ని టార్గెట్ చేస్తూ కరపత్రాలు స్థానికంగా కలకలం సృష్టించాయి. మూడో విడత ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. నేటితో మూడో విడత ప్రజా సంక్షేమ యాత్ర పూర్తి కానున్న నేపథ్యంలో గన్నెవారి పల్లి కాలనీలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అయితే ఈ క్రమంలోనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి కి వ్యతిరేకంగా కరపత్రాలు స్థానికంగా కలకలం గా మారాయి. ఆ కరపత్రాల లో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని టార్గెట్ చేస్తూ అనేక అంశాలు ఉన్నాయి. ప్రతి రోజు జేసీ సోదరులను తలచుకోకపోతే నీకు నిద్ర పట్టదు పెద్దారెడ్డి అంటూ టార్గెట్ చేశారు. పెద్దారెడ్డి ప్రజల కోసం తాను ఏం చేశారు అనేది చెప్పుకోవడం లేదని, ఎందుకంటే ఆయన చేసింది ఏమీ లేదు కాబట్టి చెప్పలేకపోతున్నారు అంటూ విమర్శించారు. దోచుకోవడం గురించి పెద్దారెడ్డి మాట్లాడడం బాగోదని కరపత్రాలలో ఎద్దేవా చేశారు. దీంతో కరపత్రాలను గురించి ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఈ పని చేసింది ఎవరో అందరికీ తెలుసన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసమే ప్రత్యర్థులు ఈ విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారు గెలవరని భావించి, ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిపై చర్చ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. కరపత్రాల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఇదిలా ఉంటే తాడిపత్రిలో కరపత్రాల పంపిణీగురించిఅలర్ట్అయినపోలీసులు ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా కరపత్రా లను ఎవరు వేశారు అన్నదానిపై విచారణ జరుపుతున్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులను పలువురిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం ముందు ముందు ఏ రూపు తీసుకుంటుందో తెలియాల్సి ఉంది.

# నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




పొగతాగడం ఆరోగ్యానికి హానికరం ప్రతీ సినిమా మొదలయ్యే ముందు వచ్చే ఈ మాటలు విని ఎంత మంది పొగ మానేస్తారో అర్థం కాదు. పొగ తాగడం వల్ల హానికరం అని తెలిసి కూడా మానలేకపోతున్నవారు చాలామందే ఉన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది. 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవం గా పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయువాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడంకోసం అవగహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారతదేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గింది.

# మ్యానిఫెస్టో... మాయ చేస్తుందా...

రాజమండ్రి, మే 30, తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు తొలి మ్యానిఫెస్టోను విడుదల చేశారు. మూడు వర్గాలను ఎంపిక చేసుకుని వారికి తాము అధికారంలోకి వస్తే ఏం చేయనున్నామో చెప్పారు. అయితే దీనికి భవిష్యత్ గ్యారంటీ అని నామకరణం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అనుసరించిన వ్యూహాన్నే చంద్రబాబు అనుసరిస్తున్నారు. కర్ణాటకలోనూ ఐదు స్పష్టమైన హామీలతో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు విడుదల చేసింది. దానికి నకలుగానే టీడీపీ తొలి మ్యానిఫేస్టోను చూడాల్సి ఉంటుంది. కర్ణాటక తరహాలోనే మహిళలకోసం ప్రత్యేక పథకాలను చంద్రబాబు ప్రకటించారు. దీనికి మహిళ శక్తి అని పేరు పెట్టారు. ఈ పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తారు. ఇంట్లో ఎందరు మహిళలున్నా వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది. 18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలు మాత్రమే దీనికి అర్హులు. ఇక జిల్లాల్లో ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించారు. అలాగే అమ్మఒడి తరహాలోనే తల్లికి వందనం కార్యక్రమం కింద ప్రతి ఏడాదికి పదిహేను వేలు ఇస్తారు. దీనికి లిమిట్ లేదు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ ఈ పథకం వర్తిస్తుంది. దీంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అంటే ఏడాదికి ఒక కుటుంబానికి 3,600 రూపాయలు సేవ్ అయినట్లే. అలాగే ఇంటింటికి మంచినీరు అందిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ప్రాధాన్యతగా దీనిని తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఇంటికీ ఉచితంగా ఇంటి కుళాయి ఇస్తారు. అన్నదాత పథకం కింద... ఇక అన్నదాత పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు పెట్టుబడి సాయాన్ని అందిస్తామన్నారు. అంతేకాకుండా యువగళం పేరుతో ఏపీలోని నిరుద్యోగులందరికీ నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు ఇద్దరు పిల్లల చట్టాన్ని ఎత్తేస్తామన్నారు. దీంతో పాటు బీసీల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తెస్తామన్నారు. అయితే ఈ హామీలను చంద్రబాబు అధికారంలోకి వస్తే అమలు చేస్తారా? లేదా? అన్నదానిపైనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబుకు తొలి ప్రయారిటీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులు మాత్రమే. వీటికి వేల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేస్తామని చెబుతున్నప్పటికీ అందుకు అవసరమైన నిధులు చంద్రబాబును ఇబ్బంది పెడతాయంటున్నారు. ఆయన ఈసారి అధికారంలోకి వస్తే అమరావతిపైన దృష్టి పెట్టిన తర్వాతనే మరో అంశాన్ని పరిశీలిస్తారన్నది ఆ పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. 2014లో మ్యానిఫేస్టోను పక్కన పెట్టారని ఇప్పటికీ అధికార పార్టీ విమర్శలు చేస్తూనే ఉంది. కర్ణాటకలో ఇప్పటికే హామీలు అమలు చే?యాలంటూ ప్రభుత్వ అధికారులు, సిబ్బందిపై ప్రజలు తిరగబడుతున్నారు. నెలకు 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్తును ఇస్తామన్న కాంగ్రెస్ ప్రకటనతో మీటర్ రీడింగ్ తీసి బిల్లులు ఇచ్చేందుకు వెళుతున్న లైన్‌మెన్లపై జనం దాడులకు దిగుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లోనూ మహిళలు కండక్టర్లపై తిరగబడుతున్నారు. యాభై వేల కోట్లు సిద్ధరామయ్య ఇచ్చిన గ్యారంటీ కార్డు కు అవుతుండటంతో ఆయన కొంత ఇబ్బంది పడుతున్నారు. మహిళలకు ఇచ్చే భృతి విషయంలోనూ కొర్రీలు పెట్టారు. అలాగే ఉచిత ప్రయాణంపై కూడా నిబంధనలు విధించారు. కేవలం పేద మహిళలకే ఈ పథకాలు వర్తిస్తాయని చెబుతున్నారు. దీంతో పాటు ఇక చంద్రబాబు హామీలు ఇచ్చి అమలు చేయరన్న అపవాదు ఎటూ ఉండనే ఉంది. అందుకే ఈ గ్యారంటీ కార్డుపై జనం ఏ మాత్రం నమ్మకం పెట్టుకుంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. చంద్రబాబు మాత్రం తనను గెలిపిస్తే ఖచ్చితంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెబుతున్నారు. రాజకీయ నేతకు ప్రథమంగా ఉండాల్సింది జనంలో నమ్మకం. జనం నమ్మితే మాత్రం బాబు ఇచ్చిన హామీలతో సక్సెస్ అవుతారు. ఇదికేవలం తొలి విడత మ్యానిఫేస్టో మాత్రమే. మలి విడత కూడా ఉండనుంది. మరి ఏడాదికి ఎన్ని వేల కోట్ల హామీలు చంద్రబాబు ఇవ్వనున్నారన్నది ఆసక్తికరంగా మారింది. హామీలు ఇవ్వడం ఓకే. గ్యారంటీ కూడా సరే. కానీ దాని అమలు మాత్రమే అసలైన ప్రశ్న. తొలుత ఈ విషయంలో చంద్రబాబు ప్రజలను నమ్మించగలిగితే యాభై శాతం సక్సెస్ అయినట్లే. లేకుంటే మాత్రం ఎన్ని హామీలు ఇచ్చినా జనం విశ్వసించరన్నది కూడా అంతే వాస్తవం.

## చెప్పులతో వైకాపా బాహాబాహీ

శ్రీ సత్యసాయి రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీలోని ఇరు వర్గాలు చెప్పులతో కొట్టుకున్నారు. కనగానపల్లి మండలం కోనాపురంలో ప్రభుత్వ నిధులను కాజేసిన వ్యవహా రంలో వైసీపీ నేతల మధ్య విభేదాలు తలెత్తాయి. విభేదాల నేపథ్యంలో కనగానపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో వైసీపీలోని ఇరు వర్గాలు చెప్పులతో కొట్టుకున్నారు. వైసీపీలోని ఇరు వర్గాల దాడులు ప్రతి దాడులతో ప్రభుత్వ ఉద్యోగులు పరుగులు పెట్టారు. పోలీసుల సమక్షంలోనే వైసీపీలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుసుకుంది.

# మితిమీరుతున్న లోన్ యాప్ ఆగడాలు

రాజమండ్రి, మే 30,ఆన్ లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఇప్పటి వరకు లోన్ యాప్ లను సంప్రదించి అప్పు తీసుకున్న వారినే వేధించిన సంఘటనలు చూశాం. కానీ తూర్పు గోదావరి జిల్లా కడియంలో సరికొత్త లోన్ యాప్ వేధింపుల ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కడియం మండలంలో నివాసం ఉండే దేవి అనే మహిళ నిన్న దిశా ఎస్ఓఎస్ కు కాల్ చేసి తనను లోన్ యాప్ నిర్వాహకుడు వేధిస్తున్నట్టుగా సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో బాధితురాలి ఇంటికి వెళ్లిన దిశ పోలీసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజుల కిందట గుర్తు తెలియని నెంబర్ నుండి తనకు 2000 రూపాయలు ఫోన్ పే ద్వారా వచ్చాయని.. అది గమనించి వెంటనే అదే నెంబర్ కు అమౌంట్ తిరిగి పంపించినట్లు తెలిపారు. అప్పటి నుండి అదే నెంబర్ నుండి వాట్సాప్ కాల్ చేసిన వ్యక్తి హిందీ, ఇంగ్లీషులో మాట్లాడుతూ వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధితురాలు వాపోయారు. అదనంగా డబ్బులు చెల్లించాలని లేదంటే తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బాధితురాలిని బెదిరించాడు. ఆగంతకుడు చెప్పిన విధంగానే బాధితురాలి ఫోటోలను మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫోటోలను పంపించడం మొదలు పెట్టాడు. ఆగంతకుడి ఆకృత్యాలు శృతిమించడంతో బాధితురాలు దిశా పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. బాధితురాలు దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దిశా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆగంతకుడు కాల్ చేసిన ఫోన్ నెంబర్, ఇతర వివరాల ఆధారంగా కడియం పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. అజ్ఞాత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వేధింపులకు పాల్పడితే వెంటనే దిశ ఎస్ఓఎస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు సూచించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు అతి పెద్ద ఫేక్ లోన్ యాప్స్ ముఠా ఆట కట్టించారు. ముగ్గురు విదేశీయుల్ని కూడా అరెస్ట్ చేశారు. లోన్ , గేమింగ్ యాప్స్ పేరుతో కస్టమర్లను ఆకర్షించి తర్వాత వారిని బ్లాక్ మెయిల్ చేసి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు.

# జలుబు, ముక్కు దిబ్బడ నుండి బయటపడాలంటే ఇంట్లో ఇలా చేయండి



వర్షాకాలం ప్రారంభమై చాలా రోజులు గడిచాయి. గత ఎనిమిది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణం పూర్తిగా చల్లబడింది. ఇది నేరుగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. చాలా మందిలో జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి అంటు వ్యాధులు విజృంభిస్తున్నాయి.కరోనా వైరస్ విజృంభిస్తున్నందున చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అందువల్ల, మీ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు మీకు సూచన వచ్చినప్పుడు, మీరు ఇంటి నివారణలను అనుసరించడం ద్వారా మొత్తం అనారోగ్యాన్ని నివారించవచ్చు.జ్వరం, దగ్గు లాంటి జబ్బులేమీ లేకపోయినా ముందుగా కాస్త గొంతు నొప్పి, ముక్కు కారడం, జలుబు లాంటివి ఉంటాయి. అందువల్ల, మీరు జలుబు మరియు గొంతు ఇన్ఫెక్షన్‌కు సమర్థవంతమైన ఇంటి నివారణను తయారు చేస్తే, మీరు జ్వరం వరకు ఆరోగ్య క్షీణతను నివారించవచ్చు. అందుకోసం ఎలాంటి హోం రెమెడీస్ చేసుకోవచ్చో చూద్దాం.వెచ్చని ద్రవాల వినియోగం మీకు జలుబు లేదా జలుబు ఉన్నప్పుడు, శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది. కాబట్టి, ద్రవపదార్థాల తీసుకోవడం పెంచాలి. కానీ ద్రవం తీసుకోవడం వల్ల చల్లని ఆహారాలు తినకూడదని గుర్తుంచుకోండి. ఇంట్లో తయారుచేసిన వేడి కూరగాయల సూప్‌ని ఆస్వాదించండి. వేడినీరు పుష్కలంగా త్రాగండి లేదా అల్లం మరియు బెల్లం కలిపిన టీని తరచుగా త్రాగండి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది.శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా కూడా నిరోధించవచ్చు. వేడి పానీయాలు ముక్కు మరియు గొంతు యొక్క వాపును ఉపశమనం చేయడం ద్వారా దగ్గు మరియు గొంతు నొప్పి యొక్క లక్షణాల నుండి ఉపశమనం కలిగిస్తాయి.ానీటజీ ఇటటవఇబిబ: సోడా తాగుతున్నారా..? ఇది తెలుసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం!ానీటజీ ఇటటవఇబిబ: సోడా తాగుతున్నారా..? ఇది తెలుసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం! ఆవిరి పట్టడంజలుబు వల్ల ముక్కు మూసుకుపోవడం, తలనొప్పి, ముక్కు కారడం, ముఖం, నుదురు నొప్పి వస్తుంది. అందువలన వేడి నీటి ఆవిరి మీకు సౌకర్యవంతమైన అనుభూతిని ఇస్తుంది.ఆవిరిని పొందడానికి మీరు విక్స్‌ను వేడి నీటిలో కూడా కలపవచ్చు. అంటే ఒక పాత్రలో నీటిని బాగా మరిగించాలి. దానికి చిటికెడు విక్స్ కలపండి. తర్వాత మీ తలపై ఒక మందపాటి దుప్పట లేదా టవల్ కప్పుకుని, మీ ముఖాన్ని వేడి నీటి పాత్ర వద్దకు తీసుకెళ్లండి మరియు ఆవిరిని పీల్చుకోండి. ఇలా రోజుకు రెండు మూడు సార్లు చేస్తే జలుబు త్వరగా తగ్గుతుంది.బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు తాగడం మంచిదేనా? మీరు ఇంకా ఎప్పుడు తాగాలనుకుంటున్నారు?బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు తాగడం మంచిదేనా? మీరు ఇంకా ఎప్పుడు తాగాలనుకుంటున్నారు?బాగా నిద్రపోండిజలుబు నుంచి బయటపడేందుకు విశ్రాంతి తప్పనిసరి. కాబట్టి బాగా నిద్రపోండి. అనేక అధ్యయనాల ప్రకారం, మీరు నిద్రిస్తున్నప్పుడు మీ శరీరం సైటోకిన్స్ అనే ప్రోటీన్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఇన్ఫెక్షన్ మరియు మంటతో పోరాడటానికి ఇది చాలా ముఖ్యం.అలాగే నిద్రిస్తున్నప్పుడు, మీ ముక్కులోని శ్లేష్మం స్తబ్ధుగా మారుతుంది. ఇది ముక్కు కారటం మరియు దగ్గుకు కారణమవుతుంది. కాబట్టి వీలైనంత ఎక్కువ ఎత్తుగ దిండ్లు వాడి నిద్రించండి.వర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ 10 ఆహారాలు తినాలివర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ 10 ఆహారాలు తినాలిఉప్పు నీటితో పుక్కిలించండిజలుబుతో గొంతు నొప్పి సర్వసాధారణం. కాబట్టి గోరువెచ్చని నీళ్లలో కాస్త ఉప్పు వేసి ఆ తర్వాత పసుపును గొంతులో వేసి ఉమ్మివేయాలి. దీని వల్ల గొంతు ఇన్ఫెక్షన్ దూరం అవుతుంది.పసుపు కూడా మీ జలుబును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కఫం పేరుకుపోకుండా నిరోధించవచ్చు.శరీరాన్ని వీలైనంత వెచ్చగా ఉంచండిజలుబు చేసినప్పుడు శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలి. వాతావరణం ఇప్పుడు చల్లగా ఉన్నందున స్వెటర్లు, మంకీ క్యాప్‌లు ధరించండి. పాదాలు చల్లగా మారకుండా జాగ్రత్తలు తీసుకోండి అంటున్నారు డాక్టర్. అరుణ.ఇలా చేయండి, పత్తికి కొన్ని విక్స్ వేసి, పాదాల క్రింద సాక్స్ ఉంచండి. చెవులకు విక్స్ కూడా జోడించండి. ఎందుకంటే మీకు జలుబు చేసినప్పుడు, మీ చెవులు మరియు కాళ్ళను గాలి నుండి వెచ్చగా ఉంచడం చాలా ముఖ్యం.





# సోడా తాగుతున్నారా..? ఇది తెలుసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం!

: చాలా మంది కూల్ డ్రింక్స్ తాగుతుంటారు. అందులోనూ సోడా ఉండే వాటిని ఎక్కువ మంది ఇష్టంగా తీసుకుంటారు. వేసవికాలం, చలికాలం అనే సంబంధం లేకుండా వీటి వాడకం ఎక్కువగా ఉంటుంది. వీటి వల్ల కలిగే ప్రయోజనాల కన్నా... ఆరోగ్య సమస్యలే ఎక్కువ. ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని తెలిసినా కూల్ డ్రింకులు, సోడాలు, చక్కెర పానీయాలు తాగడం మాత్రం ఆపలేరు చాలా మంది. ఈ డ్రింక్స్ తాగడం వల్ల మధుమేహం(టతిజీఎవబివబ), ఊబకాయం(నీఎవబతిబిఎ), కొవ్వు పెరిగి కాలేయం మరియు మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని పెంచుతుంది. కొందరు సోడా(ానీటజీ)కు బదులు డైట్ సోడా తాగితే ఆరోగ్యంపై అంతగా ప్రభావం ఉండని అనుకుంటూ ఉంటారు. కానీ, మెటబాలిక్ సిండ్రోమ్ అలాగే స్ట్రోక్ ప్రమాదాలను పెంచుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. మరి కొన్ని పరిశోధనల ప్రకారం, డైట్ సోడా(టతివబి బనీటజీ) వినియోగం కూడా ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదాన్ని పెంచుతుంది. సోడా ఎలా ప్రాణాంతకం అవుతుంది? దాదాపు 5 లక్షల మందిపై ఒక అధ్యయనం జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు ఈ అధ్యయనం సాగింది. ఇందులో నెలకు ఒకటి కంటే ఎక్కువ గ్లాసుల సోడా తినే వ్యక్తులను పరిశోధించారు. ఇలాంటి రకమైన అధ్యయనాల్లో ఇదే అతి పెద్దది కావడం విశేషం. ఇందులో తెలిసింది ఏమిటంటే.. నెలకు ఒక గ్లాసు కంటే తక్కువ తీసుకునే వారి కంటే కూడా ఎక్కువ తీసుకున్న వారు 17 శాతం ఎక్కువ మంది చనిపోతున్నారని పరిశోధకులు కనుగొన్నారు.జలుబు, ముక్కు దిబ్బడ నుండి బయటపడాలంటే ఇంట్లో ఇలా చేయండి  డైట్ సోడా వల్ల కూడా ప్రమాదమే డైట్ సోడాలో చక్కెర స్థాయిలు మామూలు సోడాలో ఉన్న స్థాయిల్లోనే ఉంటాయి. వీటిని తరచూ తీసుకునే వారు క్రమంగా బరువు పెరుగుతారు. ఇది కొన్ని రోజుల్లోనే ఊబకాయానికి దారి తీస్తుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ ను ప్రభావితం చేస్తుంది. ఇది వాపుకు దారి తీస్తుంది. దీని వల్ల మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం మొదలైనవి వంటి ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. ఇది జీవిత కాలాన్ని తగ్గిస్తుంది. ధూమపానం, మద్యపానం, బాడీ మాస్ ఇండెక్స్ (ఃఓఎ), శారీరక శ్రమ, పండ్లు మరియు కూరగాయలు తినడం ప్రాసెస్డ్ చేసిన మాంసం తీసుకున్న వారినీ పరిశోధకులు అధ్యయనం చేశారు. వారిలో అన్ని ఫలితాలు స్థిరంగా ఉన్నట్లు కనుగొన్నారు. అంటే క్రమం తగ్గకుండా సోడా లేదా డైట్ సోడా తాగే వ్యక్తులకు ప్రాణాపాయం ఉన్నట్లు తేలింది. వీరిలో ముందస్తు మరణ ప్రమాదం ఎక్కువని పరిశోధకులు తేల్చి చెప్పారు. అయినప్పటికీ, ప్రస్తుత అధ్యయనంలో సోడా వినియోగం అలాగే ముందస్తు మరణ ప్రమాదం మధ్య ఎటువంటి కారణం కానీ సంబంధం లేదు. సోడా తాగే వారు ధూమ పానం తీసుకోవడం లేదా తక్కువ ఆరోగ్యకరమైన ఆహారం వంటివి స్వీకరించడం వల్ల మరణ ప్రమాదాన్ని పెంచే ఇతర అలవాట్లను కలిగి ఉన్నారని అనుకోవచ్చు. బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు తాగడం మంచిదేనా? మీరు ఇంకా ఎప్పుడు తాగాలనుకుంటున్నారు? సోడా తాగడం వల్లే ఎదురయ్యే ఇతర ఆరోగ్య ప్రమాదాలు: × సోడా తాగడం వల్ల కేవలం బరువు పెరగడం, ఊబకాయం, గుండె జబ్బులు లాంటి సమస్యలు మాత్రమే తలెత్తుతాయని భావిస్తే పొరబడినట్లే.. ఎందుకంటే మితిమీరిన సోడా వినియోగం వల్ల ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. పెద్ద ప్రేగు క్యాన్సర్ తో పాటు పార్కిన్సన్స్ వ్యాధి ఉన్న వారు సోడా తీసుకుంటే చనిపోయే ప్రమాదం మరింత పెరుగుతుంది. నెలకు ఒకటి కంటే తక్కువ తినే వారి కంటే రోజుకు ఒకటి కంటే ఎక్కువ సోడా (చక్కెర–తీపి) తినేవారిలో ఎక్కువగా ఉంటుంది. × ప్రతి రోజూ ఒకటి కంటే ఎక్కువ చక్కెర–తీపి సోడా తాగే వ్యక్తులలో జీర్ణ సంబంధిత వ్యాధుల వల్ల చని పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. × రోజూ ఒకటి కంటే ఎక్కువ కృత్రిమ సోడా తినే వ్యక్తులు నెలకు ఒక సారి కంటే తక్కువ తినే వారి కంటే గుండె జబ్బులు, రక్త ప్రసరణ వ్యాధులతో మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ 10 ఆహారాలు తినాలి సోడాకు ప్రత్యామ్నాయంగా ఏం తీసుకోవచ్చు? మీరు సోడాను తరచూ తీసుకుంటున్నారా.. ఆరోగ్య కారణాల రీత్యా సోడాను దూరం పెట్టాలనుకుంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. సోడాను మైమరిపించే వాటిని తీసుకుంటే అటు ఆరోగ్య ప్రయోజనాలతో పాటు చెడు అలవాటు నుండి కూడా బయట పడవచ్చు. సోడాను కొద్దిగా గ్రీన్ టీ లేదా తక్కువ చక్కెరతో తయారు చేసిన బ్లాక్ కాఫీతో మార్చుకోవచ్చు. కాఫీ అలాగే టీలో గుండెకు మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని పలు పరిశోధనలు సూచించాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. వీటిని కూడా రోజుకు 2 నుండి 3 కప్పులకు మాత్రమే పరిమితం చేయాలి. × తాజాగా పిండిన నిమ్మరసం × కొబ్బరి నీరు × ఇండియన్ క్లబ్ సోడా × కొంబుచా × పండు, మూలికల కషాయాలు × ఐస్డ్, గ్రీన్ లేదా హాట్ టీ × వెజిటబుల్ జ్యూస్ × సోయా మిల్క్ చాలా పరిశోధనలు, అధ్యయనాలు తేల్చి చెప్పేదేమిటంటే.. చక్కెర పానీయాలు, శీతల పానీయాలు అనారోగ్యకరమైనవి. వాటిని తీసుకోవడం వల్ల ఎలాంటి లాభాలు ఉండకపోగా.. నష్టాలే ఎక్కువ అని పరిశోధకులు చెబుతున్నారు. సోడా వినియోగం వీలైనంత తక్కువకు లేదా పూర్తిగా మానేయడం అత్యుత్తమమని సూచిస్తున్నారు. కృత్రిమంగా తయారు చేసే సోడా వల్ల ముందస్తు మరణ ప్రమాదం పెరుగుతుందని అంటున్నారు.



# సబ్బు మరియు ఫేస్ వాష్‌లకు బదులుగా ఈ పొడితో మీ ముఖాన్ని కడుక్కోండి.. మీ చర్మం మెరిసిపోతుంది.

మనమందరం ముఖ సౌందర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. ముఖం మీద చిన్న మొటిమలు మరియు మచ్చలు మనకు చాలా చికాకు కలిగిస్తాయి. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసే ముఖంతో ఉండాలన్నది అందరి కల. అందుకోసం చాలా మంది రకరకాల సౌందర్య సాధనాలను ప్రయత్నిస్తుంటారు.మనమందరం ముఖ సౌందర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. ముఖం మీద చిన్న మొటిమలు మరియు మచ్చలు మనకు చాలా చికాకు కలిగిస్తాయి. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసే ముఖంతో ఉండాలన్నది అందరి కల. అందుకోసం చాలా మంది రకరకాల సౌందర్య సాధనాలను ప్రయత్నిస్తుంటారు.ఫెయిర్ స్కిన్ ప్రకాశాన్ని పెంచుతుంది. ముఖంపై చర్మం మెరుపును పెంచేందుకు మనం అనేక పద్ధతులను ప్రయత్నిస్తుంటాం. అయితే ఈ బ్యూటీ ప్రొడక్ట్స్ వాడటం వల్ల తక్కువ కాలంలో అందం పెరుగుతుందని, అయితే వీటిని ఎక్కువసేపు వాడటం వల్ల అనేక చర్మ సమస్యలు వస్తాయి.అలాగే చాలా మంది ముఖం కడుక్కోవడానికి సబ్బు లేదా ఫేస్ వాష్ వాడుతుంటారు. అయితే ఏంటో తెలుసా? ఈ రెండూ ముఖ చర్మానికి సరిపోవు. కొంతమందికి, ముఖంపై సబ్బును అప్లై చేయడం వల్ల అలెర్జీ ప్రతిచర్యలకు కారణమవుతుంది. ఈ సందర్భంలో, మన వంటగదిలో మన ముఖం కడగడానికి ఉత్తమమైన వాటిలో ఒకటి శెనగ పిండి.శెనగపిండి మీ ముఖాన్ని అందంగా మార్చడమే కాకుండా ఆకర్షణీయంగా మరియు మెరుస్తూ ఉంటుంది.శెనగ పిండితో ముఖానికి వాడటం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?1. శెనగ పిండితో ఫేస్ ప్యాక్ వల్ల మృత చర్మ కణాలను తొలగించడమే కాకుండా రంధ్రాలలో పేరుకుపోయిన మురికిని తొలగించే సహజ స్క్రబ్‌గా కూడా పనిచేస్తుంది.2. శెనగ పిండితో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల టానింగ్ నుండి బయటపడటమే కాకుండా ఛాయను మెరుగుపరుస్తుంది.3. రోజూ మీ ముఖాన్ని శెనగ పిండితో కడగడం వల్ల చర్మం ముడతలు తగ్గుతాయి.పురుషుల అందాన్ని మెరుగుపరిచే కొన్ని కలబంద ఫేస్ ప్యాక్స్!పురుషుల అందాన్ని మెరుగుపరిచే కొన్ని కలబంద ఫేస్ ప్యాక్స్!శెనగ పిండితో ముఖానికి వాడటం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?4. మీ ముఖాన్ని శెనగ పిండితో కడగడం వల్ల మొటిమలు, మొటిమల మచ్చలు మొదలైన వాటిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.5. మృదువుగా మరియు మెరిసే చర్మానికి సీవీడ్ మంచిది. ఇది ఛాయను మెరుగుపరచడమే కాకుండా చర్మాన్ని మెరిసేలా చేయడంలో కూడా సహాయపడుతుంది.అబ్బాయిలు! మీ చంక చాలా నల్లగా ఉందా? వాసన వస్తుందా? ... ఇలా చేస్తే సరిపోతుంది!అబ్బాయిలు! మీ చంక చాలా నల్లగా ఉందా? వాసన వస్తుందా? ... ఇలా చేస్తే సరిపోతుంది!శెనగ పిండితో మీ ముఖాన్ని ఎలా ఉపయోగించాలి?మీరు శెనగ పిండిని మీ ముఖానికి అప్లై చేసి, స్క్రబ్ చేసి తర్వాత కడిగేయవచ్చు. ఇలా రోజూ చేయడం మంచిది.శెనగ పిండిలో కొద్దిగా పాలు లేదా పెరుగు లేదా రోజ్ వాటర్ వేసి, తయారు చేసిన మిశ్రమాన్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మీ ముఖానికి అప్లై చేయండి. సుమారు 15 నిమిషాల తర్వాత, సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి.మీ అందం పెంచుకోవడానికి పౌడర్ బ్లష్, క్రీమ్ బ్లష్ లో ఏది సూటవుతుందో చూసెయ్యండి...మీ అందం పెంచుకోవడానికి పౌడర్ బ్లష్, క్రీమ్ బ్లష్ లో ఏది సూటవుతుందో చూసెయ్యండి...నిమ్మ మరియు సముద్రపు పిండి మిశ్రమాన్నినిమ్మ మరియు శెనగ పిండి మిశ్రమాన్ని స్క్రబ్‌గా కూడా ఉపయోగించవచ్చు.అయితే, ఈ పద్ధతిని ఎప్పటికప్పుడు ప్రయత్నించవచ్చు. పెరుగులో కొంచెం శెనగ పిండి మరియు చిటికెడు పసుపు వేసి పేస్ట్ చేయండి. ఈ పేస్ట్‌ను మీ ముఖం మరియు మెడపై బాగా రాయండి. సుమారు 15 నిమిషాల తర్వాత కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల ముఖ చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది.



# రోగనిరోధక శక్తి తగ్గకుండా ఉండాలంటే వర్షాకాలంలో ఇవన్నీ తీసుకోవాలి



వర్షాకాలం మనస్సు మరియు శరీరాన్ని వేడి చేసే కాలం. అయితే జాగ్రత్తలు తీసుకోకపోతే వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు, నీటి ద్వారా వచ్చే వ్యాధులు, చర్మ అలెర్జీలు, ఫుడ్ పాయిజనింగ్, అజీర్తి, జలుబు, ఇన్‌ఫ్లుఎంజా మరియు వైరల్ ఫీవర్ వంటి సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. వర్షాకాలంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గిపోతుంది. ఆహారం, వ్యాయామం మరియు నీటితో ఈ సీజన్‌లో శరీరానికి అదనపు జాగ్రత్త అవసరం.మృదువైన మరియు తేమతో కూడిన వాతావరణాలు సూక్ష్మజీవులు పెరగడానికి మరియు వ్యాప్తి చెందడానికి అనువైన వాతావరణాలు. ఈ సీజన్ మీ జీవక్రియను కూడా ప్రభావితం చేస్తుంది. వర్షాకాలం డెంగ్యూ జ్వరం, మలేరియా, టైఫాయిడ్, కలరా మరియు డయేరియా వంటి వ్యాధులు మరియు వైరల్ ఇన్ఫెక్షన్లను తెస్తుంది. అయితే వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు మీరు చేయగలిగేవి చాలా ఉన్నాయి. రుతుపవన సంబంధిత వ్యాధులను నివారించడంలో మీకు సహాయపడే కొన్ని మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలు ఇక్కడ ఉన్నాయి: తులసి తులసి మనకు అనేక ఆరోగ్య మరియు ఔషధ ప్రయోజనాలను అందించే అద్భుత మూలిక. దీనివల్ల సీజనల్ వ్యాధులను దూరం చేసుకోవచ్చు. హిందూ విశ్వాసంలో పవిత్రమైన మూలికగా పరిగణించబడే ఈ మూలిక ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది మరియు శ్వాసకోశ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.వర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ 10 ఆహారాలు తినాలివర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ 10 ఆహారాలు తినాలిపసుపు యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన పసుపు మీ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది వ్యాధులను కూడా దూరం చేస్తుంది. మీరు దీన్ని ఆహారంలో చేర్చవచ్చు లేదా గోరువెచ్చని పాలలో వేసి రాత్రిపూట త్రాగవచ్చు. ఆయుర్వేదంలో అంతర్భాగమైన పసుపు భారతదేశంలో 4,000 సంవత్సరాలకు పైగా ఉపయోగించబడుతోంది. పసుపును గాయాలకు చికిత్స చేయడానికి, కఫాన్ని తగ్గించడానికి మరియు మంటను తగ్గించడానికి ఉపయోగిస్తారు. ఇందులోని కర్కుమిన్ శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మరియు సెల్ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.పురాణాల ప్రకారం, ఈ రోజుల్లో ఇతరులతో కలిసి తింటే మిమ్మల్ని నరకంలో పడవేస్తుందని మీకు తెలుసా?పురాణాల ప్రకారం, ఈ రోజుల్లో ఇతరులతో కలిసి తింటే మిమ్మల్ని నరకంలో పడవేస్తుందని మీకు తెలుసా?ఇంగువఇంగువబ్రోన్కైటిస్, ఇన్ఫ్లుఎంజా మరియు ఆస్తమా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి పురాతన కాలం నుండి ఈ పండు ఉపయోగించబడింది. ఊ1ఔ1 వంటి ఇన్ఫ్లుఎంజాకు వ్యతిరేకంగా ప్రభావవంతమైన ఉందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి, ఇవి కడుపు సమస్యలు, గ్యాస్ మరియు మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి.అమెజాన్‌లో అద్భుతమైన తగ్గింపుతో టాప్ బ్రాండ్‌ల నుండి స్టైలిష్ వాచీలను కొనుగోలు చేయండి...!అమెజాన్‌లో అద్భుతమైన తగ్గింపుతో టాప్ బ్రాండ్‌ల నుండి స్టైలిష్ వాచీలను కొనుగోలు చేయండి...!దాల్చిన చెక్కదాల్చిన చెక్కలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడం నుండి గుండె సమస్యల చికిత్స వరకు ప్రతిదానిలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ల యొక్క అధిక మూలం, ఈ మసాలా మీ గొంతు నొప్పి, జలుబు మరియు దగ్గు చికిత్సకు కూడా సహాయపడుతుంది.

# ధోనీతో నీ బంధం సూపర్ 'సర్'..!



భారత క్రికెట్‌లో ప్రతిభను గుర్తించి చేరదీయడం.. అటగాళ్లను ప్రోత్సహించడంలో ధోనీ శైలే వేరు. కోహ్లీ, రోహిత్‌లు అతడి నీడన ఎదిగామని చెప్పేందుకు ఏమాత్రం సంకోచించరు. ఇక జడేజా అయితే తన కెరీర్ గురించి ఇటీవల చెబుతూ.."నా క్రికెట్ ప్రయాణం ఇద్దరు మహేంద్రుల మధ్యలోనే జరిగింది" అని పేర్కొన్నాడు. వీరిలో ఒకరు కోచ్ మహేంద్ర సింగ్ చౌహాన్ కాగా.. మరొకరు ధోనీ..! జడేజా కెరీర్‌ను ఎంఎస్‌డీ అంతగా ప్రభావితం చేశాడు. జడ్డూ చిక్కుల్లో పడ్డ ప్రతి సారీ ధోనీ అతడికి ఏదో రకంగా అండగా ఉంటూ వచ్చాడు. తాజాగా అద్భుతమైన ఫోర్‌తో చెన్నైకి ఐపీఎల్ అందించిన అనంతరం జడ్డూ మాట్లాడుతూ.. ఈ కప్‌ను ధోనీకి అంకితం చేస్తున్నట్లు చెప్పాడు. గతంలో 2011 ప్రపంచకప్ సమయంలో టీమ్‌ఇండియా లెజెండ్ సచిన్ కోసం కప్ సాధించామని యువరాజ్ సింగ్ చెప్పిన సన్నివేశాన్ని ఇది గుర్తుచేసింది. 2009లో జడేజా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2010లో భారత్ టీ20 ప్రపంచకప్‌లో శ్రీలంక చేతిలో ఓడిపోయి.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ ఓటమి తర్వాత కొన్ని గంటల్లో ఆరుగురు భారత క్రికెటర్లతో కలిసి జడేజా శ్రీలంకలోని సెయింట్ లూసియా పబ్‌కు వెళ్లాడు. అక్కడ వారికి కొందరు అభిమానులతో గొడవ జరిగింది. ఈ విషయం వివాదాస్పదమైంది. దీంతో బీసీసీఐ నుంచి జడ్డూ షోకాజ్ నోటీస్ అందుకొన్నాడు. కెరీర్ ప్రారంభంలోనే ఇటువంటి ఘటనలో ఇరుక్కోవడం అతడికి ఇబ్బందికరంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ధోనీ నుంచి అతడికి పూర్తి మద్దతు లభించింది. ఒక క్షమాపణ లేఖతో వివాదం సద్దుమణిగేట్లు చూశాడు. నాటి బీసీసీఐ కార్యదర్శి ఎన్.శ్రీనివాసన్ సీఎస్‌కే యజమాని కావడం గమనార్హం.ఐపీఎల్ కెరీర్ ప్రారంభంలో జడ్డూ రాజస్థాన్ జట్టు తరపున ఆడాడు. అతడు 2010లో కాంట్రాక్టు నిబంధనలు ఉల్లంఘించడంతో ఐపీఎల్ నుంచి ఏడాది దూరంగా ఉండాల్సివచ్చింది. 2011లో కొచ్చి జట్టు అతడిని కొనుగోలు చేసింది... కానీ, అదే ఏడాది ఆ జట్టును ఐపీఎల్ నుంచి రద్దు చేయాల్సి వచ్చింది. దీంతో జడేజా మళ్లీ వేలంకు వెళ్లాల్సి వచ్చింది. అప్పటికే ధోనీ నేతృత్వంలో అంతర్జాతీయ జట్లలో ఆడుతున్న అతడిని సీఎస్‌కే భారీ మొత్తం చెల్లించి దక్కించుకొంది. ఈ క్రమంలో వేలంలో డెక్కన్ ఛార్జర్స్‌తో పోటీపడింది.

నాటి నుంచి చెన్నైలోనే జడ్డూ ఐపీఎల్ ప్రస్థానం కొనసాగింది.2022లో ధోనీ నుంచి నాయకత్వ బాధ్యతలు కూడా అందుకొన్నాడు. కెప్టెన్సీ వహించిన ఎనిమిది మ్యాచ్‌ల్లో వరుసగా నాలుగు ఓడిపోయి విమర్శలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు కెప్టెన్సీ ఒత్తిడి కారణంగా అతడి బ్యాటింగ్ కూడా దెబ్బతింది. పక్కటెముకల గాయం కారణమని చెబుతూ జడేజా టోర్నీ నుంచి వైదొలిగాడు. దీంతో 9వ మ్యాచ్ నాటికి మహీ మరోసారి కెప్టెన్సీ భారం తలకెత్తుకొన్నాడు. కానీ, సీఎస్‌కే పరిస్థితి మారలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జడేజా.. సీఎస్‌కే సోషల్ మీడియా ఖాతాను అన్‌ఫాలో చేశాడు. ఎల్లో జెర్సీతో ఉన్న ఫొటోలను కూడా డిలీట్ చేశాడు. దీంతో ధోనీ-జడ్డూ మధ్య బంధం బీటలు వారిందని భారీగా ప్రచారం జరిగింది. అప్పటికే సీఎస్‌కే యాజమాన్యంతో పొసగక సురేష్ రైనా కూడా జట్టు నుంచి వైదొలిగాడు. దీంతో జడ్డూ కూడా అదే బాట పడతాడని ఫ్యాన్స్ అనుకొన్నారు. కానీ, ఆశ్చర్యకరంగా 2022 నవంబర్‌లో తాను చెన్నైకి ఆడుతున్నట్లు జడేజా ట్విటర్‌లో ప్రకటించాడు. దీంతోపాటు ధోనీకి శిరస్సు వచ్చి నమస్కరిస్తున్న ఫొటోను 'షేర్ చేశాడు.అభిమానులు జడ్డూ పేరుకు ముందు 'సర్' అని గౌరవ వాచకాన్ని తగిలిస్తారు. తొలిసారి స్వయంగా ధోనీనే జడ్డూకు ఈ బిరుదును ఇచ్చాడు. దీని వెనుక ఓ ఆసక్తికరమైన ఘటన ఉంది. 2013లో ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే జట్టు విజయం కోసం ఒక్క బంతికి రెండు పరుగులు చేయాల్సి ఉంది. క్రీజులో ఉన్న జడ్డూ ఆర్సీబీ బౌలర్ ఆర్‌పీ సింగ్ వేసిన షార్ట్‌పిచ్ వైడ్ బంతిని కొట్టి పరుగు తీశాడు. కానీ, థర్డ్‌మ్యాన్ పొజిషన్‌లోని ఫీల్డర్ రామ్‌పాల్ క్యాచ్ అందుకొన్నాడు. వికెట్ దక్కిందని కోహ్లీ సంబరాలు మొదలుపెట్టాడు. అంతలోనే అంపైర్ ఆ బంతిని నోబాల్‌గా ప్రకటించాడు. నోబాల్ (1) + ఒక పరుగు తీయడంతో సీఎస్కే ఒక బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ సందర్భంగా జడేజాను పొగడ్తలతో ముంచెత్తుతూ ధోనీ వరుసగా ట్వీట్లు చేశాడు. "మీరు సర్ జడేజాను ఒక బంతికి రెండు పరుగులు చేయమంటే.. అతడు ఒక బంతి మిగిలి ఉండగానే గెలిపిస్తాడు" అని పేర్కొన్నాడు. అంతేకాదు.. రజనీ సర్ (రజనీకాంత్) ఎప్పుడైనా 'సర్ జడేజా' బౌలింగ్‌ను ఎదుర్కోవాల్సి వస్తే.. ఆ సమరాన్ని 'క్లాష్ ఆఫ్ టైటాన్స్' అని పిలుస్తారు" అని మరో ట్వీట్ చేశాడు. అప్పటి నుంచి 'సర్ రవీంద్ర జడేజా'గా పేరు పాపులర్ అయింది.2023 ఐపీఎల్ చివరి లీగ్ మ్యాచ్‌లో ధోనీ-జడేజా మధ్య మైదానంలో వాగ్వాదం జరిగింది. అంతకు ముందు రోజే జడ్డూ 'కర్మ' ట్వీట్‌ను పోస్టు చేశాడు. మరోవైపు జడ్డూ భార్య రివాబా కూడా 'నీ సొంత మార్గంలో వెళ్లు' అంటూ ఆ పోస్టుపై కామెంట్ చేసింది. ఈ పరిణామాలు అభిమానుల్లో అనుమానాలు పెంచాయి. ఆ తర్వాత కూడా తొలి క్వాలిఫయర్ మ్యాచ్ సందర్భంగా సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ స్వయంగా మైదానం వద్దకు వచ్చి జడ్డూతో ఏదో మాట్లాడి ప్రోత్సహించి వెళ్లాడు. మళ్లీ 2022 పరిస్థితి పునరావృతం అవుతోందా..? అని అభిమానులు ఆందోళన చెందారు. కానీ, ఇవన్నీ కేవలం ఊహాగానాలే అని జడ్డూ ఫైనల్‌లో తేల్చేశాడు. కష్టకాలంలో గిల్‌ను జడ్డూ అవుట్ చేయడంతో పాటు చివరి ఓవర్‌లో సాహసోపేతమైన షాట్లతో చెన్నైకు ఐదోసారి ఐపీఎల్ కప్ అందించాడు. మ్యాచ్ అనంతరం భావోద్వేగానికి గురైన ధోనీ.. జడ్డూను ఏకంగా గాల్లోకి ఎత్తేశాడు. ఈ కప్‌ను ధోనీకి అంకితం చేస్తున్నామని జడ్డూ పోస్ట్‌మ్యాచ్ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. మరోవైపు డ్రెస్సింగ్ రూమ్‌లో ఐపీఎల్ ట్రోఫీని జడ్డూ భార్యా రివాబా ఒడిలో పెట్టి మరీ ఫొటో దిగాడు. అదీ ధోనీ-జడ్డూ బంధం. ఈ బంధానికి గుర్తుగా జడ్డూ ఇన్‌స్టాలో 'ధోనీ-జడ్డూ మూమెంట్' ప్రొఫైల్‌పిక్‌గా వెలిసింది.

# సీఎస్‌కేను భయపెట్టిన చెన్నై కుర్రాడు.. గుజరాత్ జట్టులో 'ఇంపాక్ట్' అతడు!




ఐపీఎల్ 2023 సీజన్ ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. ఐదోసారి కప్‌ను సొంతం చేసుకుంది.అయితే, ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఓడినప్పటికీ ఆ జట్టు పోరాటం మాత్రం అద్భుతం. మరీ ముఖ్యంగా బ్యాటింగ్‌లో యువ బ్యాటర్ ఆడిన తీరు ప్రశంసనీయం. టైటిల్ పోరంటేనే తీవ్ర ఒత్తిడి ఉంటుంది. సీనియర్లే విఫలమవుతూ ఉంటారు. అలాంటి సమయంలో ఓ యువ బ్యాటర్ అలవోకగా ఆడేసి చెన్నై సూపర్ కింగ్స్ గుండెల్లో కాస్త అలజడి సృష్టించాడు. ఇంతకీ ఆ యువ బ్యాటర్ చెన్నైకే చెందిన వ్యక్తి కావడం గమనార్హం.చెన్నైలో 2001లో జన్మించిన సాయి సుదర్శన్ చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్నాడు. అతడి తల్లిదండ్రులు ఉషా అలగు, ఆర్ భరద్వాజ్ క్రీడాకారులు కావడం విశేషం. 2019/20 సీజన్‌లో రాజా ఆఫ్ పాలయంపట్టి షీల్డ్‌లో 635 పరుగులు సాధించడంతో అందరి దృష్టిలో పడ్డాడు. దీంతో తమిళనాడు తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2021 సీజన్‌లో టీ20 అరంగేట్రం చేశాడు. ఎడమచేతి వాటం కలిగిన సాయి సుదర్శన్ విజయ్ హజారే ట్రోఫీలోకి ఎంట్రీ ఇచ్చాడు. నిలకడైన ఆటతీరుతో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (ంఔఖఒ) స్థానం సంపాదించాడు. ఆ లీగ్‌లో 358 పరుగులతో రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దీంతో గతేడాది మెగా వేలంలో సుదర్శన్‌ను గుజరాత్ టైటాన్స్ రూ. 20లక్షలకు కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లోనే (2022) పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో డెబ్యూ చేశాడు. ఐదు మ్యాచుల్లో 127.19 స్ట్రైక్‌రేట్‌తో 145 పరుగులు సాధించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ మొత్తం 8 మ్యాచుల్లో 362 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధశతకాలు ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌కు తిరుగులేదు. అలాంటిది సుదర్శన్‌ను కీలకమైన మ్యాచుల్లో 'ఇంపాక్ట్ ప్లేయర్'గా బరిలోకి దింపడం గమనార్హం. దీంతో తమిళనాడు ప్రీమియర్ లీగ్ కోసం తొలిసారి వేలం నిర్వహించగా.. లైకా కోవల్ కింగ్స్ జట్టు రికార్డు స్థాయిలో సుదర్శన్‌ను రూ. 21.6 లక్షలకు దక్కించుకుంది. ఈ క్రమంలో కుర్రాళ్లను వెతికిపట్టుకునే చెన్నై సూపర్ కింగ్స్ కూడా సాయి సుదర్శన్‌ను తమ జట్టులోకి తీసుకొనేందుకు మొగ్గు చూపొచ్చని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్‌లో ఆటగాళ్ల వేలం ఉండొచ్చని వార్తల నేపథ్యంలో సాయి సుదర్శన్ హాట్‌కేక్ అవుతాడని పేర్కొన్నారు. ఇలాగే ఓ రెండు సీజన్లలో నిలకడైన ఆటతీరును ప్రదర్శిస్తే భారత టీ20 జట్టులోకి వచ్చేందుకు మెరుగైన అవకాశాలు ఉంటాయి.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్‌కు శుభారంభమే దక్కింది. ఓపెనర్లు సాహా (54), శుభ్‌మన్ గిల్ (39) తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. గిల్ ఔటయ్యాక ఇంపాక్ట్ ప్లేయర్‌గా క్రీజ్‌లోకి వచ్చిన సాయి సుదర్శన్ (96:47 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) సాహాతో కలిసి కీలక భాగస్వామ్యం నిర్మించాడు. హాఫ్ సెంచరీ చేయడానికి 33 బంతులను తీసుకున్న సాయి సుదర్శన్ ఆ తర్వాత విజృంభించాడు. వరుసగా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 14 బంతుల్లోనే మరో 44 పరుగులు జోడించాడు. పతిరణ, దేశ్ పాండే బౌలింగ్‌ను తుత్తునియలు చేశాడు.

# ఇదంతా 'మహీ'మే: చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్లు



ఐపీఎల్ చరిత్రలో (ఎఖఒ) ఐదుసార్లు విజేతగా నిలిచిన రెండో జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్ (ఊాఐ) అవతరించింది. ఇంతకుముందు ముంబయి ఇండియన్స్ మాత్రమే ఐదు ట్రోఫీలను గెలుచుకుంది.ఇప్పుడు ఎంఎస్ ధోనీ (ఓూ అప్త్రనీనితి) నాయకత్వంలోని సీఎస్‌కే ఐపీఎల్ 2023 సీజన్ (ఎఖఒ 2023) ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను (ఊాఐ లబ ఉ) మట్టికరిపించింది. ఈ సీజన్ ప్రారంభ మ్యాచ్ ఇరు జట్ల మధ్యే జరిగింది. అందులో గుజరాత్ గెలిచింది. అయితే, తొలి క్వాలిఫయర్‌లో మరోసారి ఇరు జట్లూ తలపడ్డాయి. సీఎస్‌కే విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఇక్కడా చివరి బంతికి జీటీని చిత్తు చేసిన చెన్నై టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. వర్షం కారణంగా అర్ధరాత్రి దాటినా.. ఈ మ్యాచ్‌కు 3.2 కోట్ల వ్యూవర్‌షిప్ వచ్చినట్లు జియో సినిమా వెల్లడించింది. వీక్షణలపరంగా ఇదే రికార్డు. మ్యాచ్ అనంతరం చెన్నై ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది మాట్లాడారు. మరీ ముఖ్యంగా సీఎస్‌కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు."జడేజా ఆల్‌రౌండర్ షో వల్ల తొలి క్వాలిఫయర్‌లోనూ గుజరాత్‌పై విజయం సాధించాం. ఫైనల్‌లో మరోసారి అతడే గెలిపించాడు. శుభ్‌మన్ గిల్ వంటి కీలక వికెట్‌ను తీయడంతోపాటు విలువైన పరుగులు చేసిన జడేజా గన్ ప్లేయర్. గత సీజన్‌లో తీవ్ర నిరుత్సాహానికి గురైన సందర్భాలను చవిచూశాడు. కెప్టెన్సీ కష్టంగా మారడం, గాయాలు కావడంతో ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. టెస్టుల్లోకి అడుగు పెట్టిన జడేజా అదరగొట్టేసి సీఎస్‌కేలోకి అడుగు పెట్టాడు. బంతితో కీలక పాత్ర పోషించిన జడ్డూ.. లోయర్ ఆర్డర్‌లో జట్టుకు వెన్నెముకగా నిలిచాడు. మేం 20 మంది కీలక ఆటగాళ్లు .. 15 మంది కోచింగ్ సిబ్బందితో బరిలోకి దిగాం. ఆల్‌రౌండర్ జడేజాకు మద్దతుగా నిలిచి అతడిలోని ఆటకు మరింత పదును పెట్టడంలో ధోనీ ముఖ్య భూమిక పోషించాడు. అతడిపై ఉంచిన నమ్మకానికి ఈ మ్యాచ్‌లో ప్రతిఫలం అందించాడు" అని ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తెలిపాడు."ఫైనల్‌లో విజయం సాధించి కప్‌ను సొంతం చేసుకోవడం బాగుంది. సీఎస్‌కే జట్టుతో ప్రయాణించడం ఎల్లవేళలా ఆనందంగా ఉంటుంది. యువ బౌలర్లు ఒత్తిడిని తీసుకోవడానికి ముందుకు రావడం అభినందనీయం. ఇలాంటి ప్రదర్శన చూస్తే మాకు గర్వంగా ఉంటుంది. తుషార్ దేశ్ పాండే ఈ మ్యాచ్ మినహా.. మిగతా వాటిల్లో మెరుగ్గా రాణించాడు. నా బెస్ట్ ఫ్రెండ్ కీరన్ పొలార్డ్ మ్యాచ్‌ను చూసి ఉంటాడని భావిస్తున్నా" అని బౌలింగ్ కోచ్ బ్రావో వ్యాఖ్యానించాడు."ప్రతిసారి మ్యాచ్ విజయం గురించే మాట్లాడుకుంటూ ఉన్నాం. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన రాయుడు కూడా ఫైనల్‌లో విజయంతోనే ముగిస్తానని అంటూ ఉన్నాడు. అతడి నమ్మకం అసాధారణమైంది. ప్రతి గేమ్‌లోనూ మన భాగస్వామ్యం అంటూ ఉండాలి. ఇదే సింపుల్ గేమ్ ప్లాన్. తప్పకుండా మేం బాగా ఆడతామని తెలుసు. ఫైనల్‌లో విజయం సాధించడానికి ప్రతి ఒక్కరి సహకారం ఉంది" అని దీపక్ అన్నాడు."గత సీజన్ పరిస్థితిని మరోసారి గుర్తుకు తెచ్చుకుంటే.. ఈసారి విజేతగా నిలవడం ప్రత్యేకంగా అనిపిస్తోంది. మా శైలిలో పుంజుకొని ఛాంపియన్‌గా అవతరించాం. చెపాక్‌తోపాటు బయటి మైదానాల్లోనూ విజయం సాధించాం. ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించారు. దేవన్ కాన్వే, జింక్స్ (అజింక్య రహానె).. ఇలా అందరం రాణించాం.

# ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు గుడ్ న్యూస్.. స్టార్ ఆటగాడు వచ్చేస్తున్నాడు

వన్డే ప్రపంచకప్-2023కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్. భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించే పనిలో పడ్డాడు.పంత్ ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో అతడికి వైద్యులు పలు సర్జరీలు నిర్వహించారు. అయితే అతడు కోలుకునే క్రమంలో మరో మైనర్ సర్జరీ అవసరమని తొలుత వైద్యులు సూచించారు. కానీ ఇప్పుడు పంత్ మరింత మెర్గుగా కోలుకోవడంతో మరి ఎటువంటి సర్జరీలు అవసరములేదని వైద్యులు తెల్చిచేప్పేశారు.ఈ క్రమంలో ఏన్సీఏలో చేరిన పంత్ తన పూర్వ వైభవాన్ని పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడు మరో రెండు మూడు నెలల్లో తిరిగి మైదానంలో అడుగుపెట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక ఇదే విషయాన్ని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు ధృవీకరించారు."పంత్‌కు ఇప్పటికే పలు పలు సర్జరీలు జరిగాయి. అయితే అతడికి మరో మైనర్ సర్జరీ అవసరమని తొలుత భావించారు. అతడిని ప్రతి పదిహేను రోజులకు ఒకసారి వైద్యులు చెకాప్ చేశారు. పంత్ ప్రస్తుతం బాగా కోలుకుంటున్నాడు. కాబట్టి ఇప్పుడు అతడికి మరి ఎటువంటి సర్జరీలు అవసరమలేదని వైద్యులు నిర్ణయించారు.ఇది భారత క్రికెట్‌కు చాలా మంచి వార్త. పంత్ మనం? మొదట ఊహించిన దాని కంటే ముందుగానే మైదానంలో అడుగుపెట్టే అవకాశం ఉంది" అని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు ఇన్‌సైడ్ స్పోర్ట్‌తో పేర్కొన్నారు. కాగా భారత్ వేదికగా జరగనున్న ఈ ఏడాది వన్డే ప్రపంచకప్‌లో పంత్ రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇక గతేడాది డిసెంబర్ నుంచి పంత్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతడు ఐపీఎల్-2023తో పాటు వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూరమయ్యాడు.






# మెగా భోళా మేనియా... ఇక షురూ చేయాల్సిందే!




మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ సినిమా షూటింగ్ దాదాపు దశకు చేరుకుంది. చివరి షెడ్యూల్లో ఒక రెండు మూడు సన్నివేశాలు షూట్ చేస్తే ఇక మొత్తం షూట్ వర్క్ కూడా ఫినిష్ అయినట్లే. ఇక దర్శకుడు మెహర్ రమేష్ వీలైనంత త్వరగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను ఫినిష్ చేసుకోవాలని అనుకుంటున్నారు. అయితే మరోవైపు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ విషయంలో కూడా వేగాన్ని పెంచేందుకు చిత్ర యూనిట్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొన్ని స్పెషల్ పోస్టర్స్ కూడా విడుదల చేశారు. అయితే సినిమాకు సంబంధించిన సాంగ్స్ ఎప్పుడు విడుదల చేస్తారు అనే విషయంలో క్లారిటీ ఇవ్వకపోవడం వలన మొన్నటి వరకు చిత్ర యూనిట్ ఆలస్యం చేస్తుంది అని కామెంట్స్ అందుకుంది. కానీ మొత్తానికి ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నట్లుగా ఒక అప్డేట్ అయితే ఇచ్చేశారు. అద్భుతమైన పోస్టర్ కూడా వదిలారు. భోళా శంకర్ బోలా మేనియా త్వరలోనే మొదలవుతుంది అంటూ మెగాస్టార్ స్టైలిష్ స్టీల్ ఇచ్చిన ఒక పోస్టర్ కూడా విడుదల చేయడం జరిగింది. ఆ పోస్టర్ ఇప్పుడు మెగా ఫాన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ సినిమాకు మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. మొదటిసారి అతను ఒక హీరో సినిమాకు వర్క్ చేస్తున్నాడు. దీంతో ఈ సినిమా మ్యూజిక్ పై కూడా అంచనాలు గట్టిగానే ఉన్నాయి గత సినిమాల పాటలు కూడా చాలా బాగా హీట్ అయ్యాయి. ఇక ఇప్పుడు మెగాస్టార్ తో ఈ కాంబినేషన్ నుంచి ఎలాంటి సాంగ్స్ వస్తాయి అనేది హైలెట్ అవుతుంది. ఇక త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మొదటి పాటను విడుదల చేయబోతున్నారు. భోళా శంకర్ సినిమాలో ఆగస్టు 9వ తేదీన విడుదల చేయబోతున్నారు. ఆమధ్య సినిమా విడుదల వాయిదా పడవచ్చు అనే రూమర్స్ కొన్ని వచ్చాయి. కానీ అందులో ఎలాంటి అనుమానం లేదు అని అనుకున్న సమయానికి సినిమా విడుదలవుతుంది అని నిర్మాతలు క్లారిటీ ఇచ్చారు ఈ సినిమాలో కీర్తి సురేష్ మెగాస్టార్ సోదరిగా కనిపిస్తూ ఉండగా తమన్నా మెయిన్ హీరోయిన్ గా నటిస్తోంది.

# లెజెండ్ బయోపిక్ కి ఆమెను మించి మరెవ్వరు దొరకలేదా?

భారత క్రికెట్ కు ఈ స్థాయిని తీసుకు వచ్చిన వారిలో సౌరవ్ గంగూలీ ఒకరు అనడంలో సందేహం లేదు. కెప్టెన్ గా గంగూలీ సాధించిన విజయాలు ఇండియన్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికి నిలిచి ఉంటాయి అనడంలో సందేహం లేదు. అలాంటి లెజెండ్ గంగూలీ యొక్క బయోపిక్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే సచిన్.. ధోనీ తో పాటు పలువురు స్టార్ క్రికెటర్స్ యొక్క బయోపిక్ లు వచ్చాయి. ధోనీ బయోపిక్ కమర్షియల్ గా ఎంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకుందో అందరికి తెల్సిందే. ఇప్పుడు అదే స్థాయిలో సౌరవ్ గంగూలీ యొక్క బయోపిక్ ను ప్రేక్షకుల ముందుకు తీసు కు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. బాలీవుడ్ యంగ్ స్టార్



ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్ర లో లువ్ రంజన్ ఫిలిమ్స్ బ్యానర్ లో ఈ భారీ బయోపిక్ ను నిర్మించబోతున్నారు. ఇప్పటికే సౌరవ్ గంగూలీ స్క్రిప్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం నిర్మాతలు సినిమా యొక్క దర్శకత్వ బాధ్యతల ను సూపర్ స్టార్ రజినీకాంత్ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ కు ఇచ్చేందుకు చర్చలు జరుపుతున్నారు. తమిళంలో పలు సినిమాల ను రూపొందించిన ఐశ్వర్య రజినీకాంత్ ఇప్పటి వరకు మంచి కమర్షియల్ సక్సెస్ లను సొంతం చేసుకోలేక పోయింది. దర్శకురాలిగా ఐశ్వర్య రజినీకాంత్ పదేళ్లుగా కొనసాగుతున్నా కూడా ఒక్క సినిమాతో కూడా కమర్షియల్ గా బిగ్ సక్సెన్ ను దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అలాంటి దర్శకురాలికి ఎలా లెజెండ్ సౌరవ్ గంగూలీ యొక్క బయోపిక్ యొక్క దర్శకత్వ బాధ్యతను అప్పగిస్తారు అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ఒక బిగ్ కమర్షియల్ బాలీవుడ్ డైరెక్టర్ లేదా సౌత్ డైరెక్టర్ కి దర్శకత్వ బాధ్యతలు ఇవ్వాల ని... లేదంటే గంగూలీ యొక్క బయోపిక్ ను తీయడమే ఆపేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. మరి నిర్మాతలు ఏమైనా నిర్ణయం మార్చుకుంటారా అనేది చూడాలి.

# విశ్వక్ 11.. అసలు మ్యాటర్ ఇది!




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతి సినిమా లో ఒక కొత్త తరహా లుక్ తో దర్శనమిస్తున్నాడు. ఓ వైపు రెగ్యులర్ మాస్ కమర్షియల్ సినిమాలు చేస్తూనే మరో వైపు ప్రయోగాత్మక మైన సినిమాలు కూడా చేస్తున్నాడు. అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకుంటు వెళుతున్న విశ్వక్ సేన్ రాబోయే తన 11వ సినిమా తో కూడా మరో కొత్త తరహా కిక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కృష్ణ చైతన్య దర్శకత్వంలో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో విశ్వక్ తన 11వ సినిమా చేస్తున్నాడు. ఇటీవల ఈ సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఇక రెగ్యులర్ షూటింగ్ వేగంగా కొనసాగుతున్న సమయంలో సినిమా కు సంబంధించిన ఒక కొత్త గాసిప్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ చిత్రం కథ ఆంధ్రప్రదేశ్ కి చెందిన ఒక వివాదాస్పద రాజకీయ నాయకుడి పై ఆధారపడి తీస్తున్నారు అని టాక్ వచ్చింది. ఆ పొలిటికల్ లీడర్ కు సంబంధించిన కీలక మైన అంశాల ను సినిమా లో హైలెట్ చేయబోతున్నారని వార్తలు అల్లేస్తున్నారు. ఈ విషయం మీద ప్రత్యేకంగా చిత్ర యూనిట్ ని సంప్రదించగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చారు. వీూ 11 కథ సీన్స్.. ఏవి కూడా రియల్ లైఫ్ కు చెందినవి కావు అని దర్శకుడు కృష్ణ చైతన్య కంప్లీట్ గా ఈ సినిమా ను ఫిక్షనల్ డ్రామాగా తెర పైకి తీసుకు వస్తున్నట్లు చెబుతున్నారు. యాక్షన్ తో పాటు మంచి ఎమోషన్ సినిమా లో హైలెట్ అవుతుందని తెలుస్తోంది. పీరియాడ్ డ్రామాగా రానున్న ఈ సినిమాలో విశ్వక్ మాస్ లుక్ కూడా ఆకట్టుకుంటుందని పోస్టర్ తోనే క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సినిమా ను సితార ఎంటర్టైన్మెంట్ మంచి నిర్మాణ విలువలతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. కృష్ణ చైతన్య మేకింగ్ ఈ సినిమా మరింత కొత్తగా ఉండబోతోందట. ఇక విభిన్నమైన సినిమాలతో క్రేజ్ పెంచుకుంటున్న కథానాయకుడు విశ్వక్ సేన్ ఈ సినిమా తో కూడా మరో బిగ్ హిట్ అందుకోవడం పక్కా అని అర్థమవుతోంది.

## కొణిదెల వారి కోడలు ఉపాసనపై స్పెషల్ కేరింగ్!

మెగా కోడలు ఉపాసన కొణిదెల మాతృమూర్తిగా కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని మెగాస్టార్ చిరంజీవి అభిమానులతో ఎంతో సంతోషంగా షేర్ చేసుకున్నారు. మా ఇంటికి మనవడు..మనవరాలు రాబోతున్నారంటూ! తన ఆనందాన్ని అభిమానులో పంచుకున్నారు. ఇప్పటికే ఉపాసన ఏడు నెలల గర్భిణీగా అంటూ రామ్ చరణ్ ఓ సందర్భంలో మరోసారి విషయాన్ని గుర్తు చేసారు. జపాన్ అంటే తనకి ఎంతో ఇష్టమని... ఇప్పుడు జపాన్ వెళ్దామన్నా ఉపాసన లగేజ్ రెడీ చేసి పదా! అంటుందని సరదాగా వ్యాఖ్యానించారు. జపాన్ అభిమానులతో మెగా దంపతుల బాండింగ్ గురించి ఆ రకంగా చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం ఉపాసన ఏం చేస్తున్నట్లు? అంటే అంటే ఇంటి గడప కూడా దాటడం లేదని సమాచారం. నిత్యం బిజినెస్ పనుల్లో బిజీగా ఉండే ఉపాసన ఇప్పుడు వాటికి పూర్తిగా దూరమైనట్లు తెలుస్తుంది. నెలలు సమీపిస్తుండటంతో కుటుంబ సభ్యులు అమెని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో చరణ్ ప్రేమాభిమానాలు కూడా అంతే అవసరం కావడంతో షూట్ ముగిసిన వెంటనే చరణ్ నేరుగా ఇంటికి చేరుకుని భార్యతోనే సమయాన్ని గడుపుతున్నారుట. ఏవైనా పనులున్నా ఈ రెండు నెలలు పాటు నో వర్క్ అనేస్తున్నారుట. ప్రస్తుతం ఉపాసన తల్లిదండ్రుల ఇంట్లోనే ఉంటున్నట్లు సమాచారం. డాక్టర్ల సూచనలు..సలహాలతోనే డే ముగుస్తున్నట్లు తెలుస్తుంది. రెగ్యులర్ గా చెకప్ లు..అవసరమైన మెడికేషన్ తీసుకుంటు న్నారుట. నెల రోజుల క్రితం వరకూ చిన్నపాటి ఎక్సర సైజులు చేసేవారుట. ఇప్పుడు వాటికి పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు సమాచారం. అలాగే ఉపాసన బేబి బంప్ ఫోటోలు సోషల్ మీడియాలో ఎక్కడా లీక్ కాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తుంది.

# ప్రభాస్ న్యూ ప్రాజెక్ట్.. కాంబో అదిరింది!



యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ ఈ మధ్య కాలంలో మాంచి ఊపులో కనిపిస్తున్నాడు. అందుకే మరే బడా హీరో చేయని విధంగా సినిమాల మీద సినిమాలు చేస్తూ దేశ వ్యాప్తంగా సెన్సేషన్ అవుతోన్నాడు. దీంతో మరింత ఉత్సాహంగా ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటూ వస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ - యూవీ క్రియేషన్స్ బ్రేకప్ వార్త మరింత హాట్ టాపిక్గా మారింది. కొన్నేళ్ల క్రితం ప్రభాస్ స్నేహితులు యూవీ క్రియేషన్స్ అనే సంస్థను స్థాపించారు. ఇందులో యంగ్ రెబెల్ స్టార్ పలు చిత్రాలను కూడా చేశాడు. అయితే ఇప్పుడీ సంస్థ కొంచెం స్లో గా వస్తున్నారు .యూవీ క్రియేషన్స్ సంస్థతో ప్రభాస్కు కొంచెం గ్యాప్ రావడం తో టాలీవుడ్లోని బడా నిర్మాతకు కలిసి వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన మరెవరో కాదు.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్. ఈయన ఇప్పటికే టాలీవుడ్లో ఎన్నో సినిమాలను నిర్మించి బిగ్ ప్రొడ్యూసర్గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడీయన ఏకంగా ప్రభాస్తో చేతులు కలిపి కోట్ల డీల్ చేసుకున్నారట. యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్.. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమాను ప్రకటించాడు. దీనికి టీ సిరీస్ బ్యానర్తో పాటు యువీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఇప్పుడు యూవీ సంస్థ దీని నుంచి తప్పుకోవడంతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇందులో భాగస్వామిగా చేరిందట. ఇందుకోసం విశ్వప్రసాద్.. యువీ సంస్థకు కొన్ని కోట్ల రూపాయలతో డీల్ క్లోజ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే 'ఆదిపురుష్' తెలుగు రాష్ట్రాల హక్కులను ఏకంగా రూ. 170 కోట్లకు కొనుగోలు చేశారు. 'స్పిరిట్' మాత్రమే కాదు.. ప్రభాస్ - మారుతి కాంబినేషన్లో రూపొందుతోన్న సినిమాను కూడా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థనే తీసుకుంది. వాస్తవానికి దీన్ని డీవీవీ దానయ్య ప్రొడ్యూస్ చేయాల్సి ఉండగా.. ఆయన తప్పుకున్నారు. దీంతో ఆ బాధ్యతను విశ్వ ప్రసాద్ తీసుకున్నారు. మొత్తానికి ప్రభాస్ కోసం ఆయన కొన్ని కోట్ల రూపాయలతో రిస్క్ చేస్తున్నారని చెప్పాలి.

# బేబమ్మ కూడా గ్లామర్ గీత దాటేసింది

సాధారణంగా ఏ రంగంలో నైనా సుదీర్ఘ కాలం పాటు సక్సెస్ఫుల్ గా కెరీర్ ను ముందుకు తీసుకు వెళ్లడం అంటే మామూలు విషయం కాదు. అలాంటిది గ్లామర్ కు ప్రాధాన్యం ఇచ్చే సినీ రంగం లో ఇది మరింత కష్టం అనే చెప్పాలి. ఈ పరిస్థితుల్లో నూ ఫలితాల తో సంబంధం లేకుండా దూసుకుపోతోన్న హీరోయిన్లు తెలుగు సినీ ఇండస్ట్రీలో కొందరు ఉన్నారు. అందులో కృతి శెట్టి ఒకరు. 'ఉప్పెన' చిత్రంతో టాలీవుడ్లోకి హీరోయిన్ గా వచ్చిన కృతి శెట్టి.. ఆ తర్వాత వరుసగా హిట్లు మీద హిట్లు కొట్టింది. కానీ ఆమె నటించిన గత నాలుగు చిత్రాలు మాత్రం డిజాస్టర్లు గా మిగిలాయి. అయినా ఆమె మరిన్ని ఆఫర్ల ను అందుకుంటూనే ఉంది. ఇలా సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో మాత్రం బేబమ్మ ఎంతో యాక్టివ్గా ఉంటూ ఫ్యాన్స్ కు మజా ను పంచుతోంది. సినిమాల్లోకి హీరోయిన్ గా అడుగు పెట్టిన తర్వాత కృతి శెట్టి పెద్దగా స్కిన్ షో మాత్రం చేయలేదని తెలిసిందే. కానీ ఈ మధ్య ప్రతికూల ఫలితాలు ఎదురవుతోన్న కారణమో ఏమో కానీ.. తరచూ గ్లామర్ షో చేస్తోన్న ఫొటోల ను సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేస్తూనే ఉంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్యూట్ హీరోయిన్ కొన్ని ఘాటు ఫొటోల ను ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసుకుంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో డోసు పెంచేసి మరీ బోల్టు ట్రీట్ ఇస్తోన్న కృతి శెట్టి.. తాజాగా తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో డీప్ నెక్ డ్రెస్లో క్లీవేజ్ షో చేసే ఫొటోలను షేర్ చేసింది. అంతేకాదు ఇందులో ముందుకు వంగి కొన్ని పక్కకు పడుకుని కొన్ని పిక్స్ కు ఫోజులు ఇచ్చింది. దీంతో ఆమె లేలేత అందాలు చూపరుల కు ఓ రేంజ్లో కనువిందు చేసేస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోయిన్ కృతి శెట్టి షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ స్థాయిలో స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె పిక్స్ కు చాలా మంది 'అదుర్స్' 'సూపర్' 'క్యూట్' 'గార్జియస్' 'సెక్సీ' అంటూ రకరకాల కామెంట్లు చేస్తోన్నారు. ఫలితంగా కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫొటోలు ఇంటర్నెట్ లో విపరీతంగా వైరల్ అవుతోన్నాయి.



# 44 ఏళ్ల వయసులో మార్షల్ ఆర్ట్స్ సాధ్యమేనా సిద్దార్థ్?

మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అన్నది చిన్న వయసు నుంచే అలవాటు చేసుకోవాలి. ఆ యవసులో కాళ్లు.. చేతులు..వాటి తాలుకా కీళ్లు లేతగా ఉండటంతో అనుగుణంగా వంగడానికి వీలు ఉంటుంది. అది ఎంతో కఠోరమైన శిక్షణ. మనసు లగ్నంతో పాటు..మనిషి ఎంతో దృష్టి సారిస్తే తప్ప! సాధ్యం కాని విద్య అది. పవన్ కళ్యాణ్ లాంటి హీరో కూడా మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ తీసుకున్నవారే. చిన్న వయసులోనే పవన్ కి ఈ విద్యపై ఆసక్తి ఉండటంతో! ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకుని అందులో టెక్నిక్ లు నేర్చుకున్నాడు. ఇది పూర్తిగా సెల్ఫ్ డిఫెన్స్ కి ఎంతగానో ఉపయోగ పడే విద్యగా



భావిస్తారు. అయితే 44 ఏళ్ల వయసులో నటుడు సిద్దార్థ్ కూడా మార్షల్ ఆర్ట్స్ లో ట్రైనింగ్ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన హీరోగా 'టక్కర్' అనే సినిమా తెరకెక్కుతోంది. కార్తీక్ జి. క్రిష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు..తమిళ్ లో ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా సిద్దార్థ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నట్లు తెలిపాడు. ఇప్పటివరకూ తనని లవర్ బోయ్ గా..చాక్లెట్ బోయ్ గానే తెరపై చూసారని..తొలిసారి యాక్షన్ హీరోగా చూస్తారని..ఈ సినిమా ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. 'ఇప్పటికే ఓ ప్రత్యేకమైన జోనర్ సినిమాలే చేసాను. ఒక పాత్ర ఇస్తే ఆరంభం నుంచి చివరి దాకా సిద్దార్థ్ లా కాకుండా ఒక పాత్రలాగే కనిపించేలా నటించా. ఈక్రమంలో నువ్వు ఎందుకు కమర్శియల్ సినిమాలు చేయడం లేదని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానం టక్కర్ ఇస్తుంది. తొలిసారి మార్సల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. అందుకోసం ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నా. కండలు పెంచాను. భారీ పోరాట సన్నివేశాల్లో నటించాను. కొత్త తరానికి నచ్చేలా ఓ మంచి ప్రేమ కథ కూడా ఉంది. మొత్తంగా సినిమాలో కొత్త సిద్దార్థ్ ని చూస్తారని ధీమా వ్యక్తం చేసారు. అయితే సిద్దార్థ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వెనుక నెటి జనులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. 44 ఏళ్ల వయసులో ఈ విద్య ఎలా సాధ్యమంటూ కామెంట్లు పోస్ట్ చేస్తారు.

# ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయని మాంటేశ్వరి పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా




కర్నూలు, మే 30విభారె న్యూస్ : విద్య హక్కు చట్ట ప్రకారం ప్రవేట్ విద్యాసంస్థల్లో భర్తీ చేయాల్సిన 25% సీట్లలో ప్రభుత్వం కేటాయించిన విద్యార్థులకు సీట్లు ఇవ్వడం లేని మాంటెశ్వరి స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని స్కూల్ ఎడ్యుకేషన్ ఏడి శామ్యూల్ పాల్ గారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా సిటీ అధ్యక్షులు అమర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలలో 25% పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు చేసిన ఆదేశాలను అమలు చేయకుండా మాకు ప్రభుత్వం అందించే ఫీజులు సరిపోవు విద్యార్థుల తల్లిదండ్రులు ఆధారంగా ఫీజులు కడితేనే సీట్లు ఇస్తాము లేదంటే ఇవ్వము అనేసి స్పష్టంగా చెబుతున్నారని దానితోపాటు రకరకాల సాకులు చూపి సీట్లు ఇవ్వడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులను స్కూల్ చుట్టూ చాలాసార్లు తిప్పించుకుంటూ సీట్లు ఇవ్వడం లేదని ఆధారాలతో సహా ఏడి గారికి డీఈఓ గారికి చూపించడం జరిగింది కాబట్టి అలాంటి పాఠశాలలపై ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూన్ నెల 3వ తేదీన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం



కర్నూలు, మే 30విభారె న్యూస్ : కర్నూలు.. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం జూన్ నెల 3 వ తేదీ శనివారం నాడు సి.ఆర్.భవన్ (సిపిఐ ఆఫీసు )కర్నూలు నందు జరుగుతుందని, ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్, కే.రామకృష్ణ , పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్, పి.రామచంద్రయ్య పాల్గొంటారని, ఈ సమావేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల పూర్తయినప్పటికీ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడంతో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని,జిల్లాలో ఉన్నటువంటి సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల మీద చర్చించి ఒక పోరాట కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ, కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## తమ్మరాజు పల్లె లో . సిఐటియు జెండా ఆవిష్కరణ



నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-సిఐటియు 53వ ఆవిర్భావ సందర్భంగా సిఐటియు. ఆధ్వర్యంలో తమ్మరాజు పల్లె యందు మంగళవారం నాడు ఆవిష్కరించారు . పాణ్యం మండలం. తమ్మరాజు పల్లి గ్రామంలో. సిఐటియు 53వ. ఆవిర్భావ సందర్భంగా అమాలి యూనియన్ ఆధ్వర్యంలో. సిఐటియు. జెండాను సిఐటియు మండల కార్యదర్శి కే భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హమాలి కార్మికులు సమస్య పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉండాలని వారు అన్నారు కార్మికులకు. పించను. ఈఎస్ఐ. పిఎఫ్. సౌకర్యం కల్పించాలని .ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని న్నారు నిరంతరం కార్మికుల కోసం సిఐటియు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ . జిల్లానాయకులు బత్తిని ప్రతాప్ కె.జె శ్రీనివాసరావు. హమాలి యూనియన్ నాయకులు. వెంకటేశ్వర్లు. మధు సురేష్. విష్ణు కేశయాలు .మద్దిలేటి .పరమేష్ .తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ జెఎసి అమరావతి కర్నూలు జిల్లా శాఖ





కర్నూలు, మే 30విభారె న్యూస్ :కమిటీ పిలుపుమేరకు కర్నూలు ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు ఈ దీక్ష జిల్లా జేఏసీ ఛైర్మన్ మరియు ప్రధాన కార్యదర్శి గిరి కుమార్ రెడ్డి మరియు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.× ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు గత 83 రోజులుగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం చేపట్టామని ఎక్కడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కానీ అలాగే ప్రభుత్వం ఇబ్బంది పడే పరిస్థితిని గాని కల్పించకుండా సామరస్య పూర్వక వాతావరణంలో నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఈ తీరు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొల్పిందని భవిష్యత్తులో ఉద్యోగులు నాయకత్వాన్ని ఒత్తిడి చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తే జరుగు పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలియజేశారు అంతేకాకుండా ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాలు అన్నీ కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించామని భవిష్యత్తులో మిగిలి ఉన్నది "సమ్మె" మాత్రమేనని ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ ఉద్యోగులు తీసుకునేటటువంటి నిర్ణయానికి జరుగు పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలియజేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వానికి ఇచ్చినటువంటి మెమోరాండం లో ఉన్నటువంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు, ఉద్యోగుల

### ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర



సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాసంఘాలు అన్నీ కలిపి ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలిచి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమాన్ని ఏపీ జెఎసి అమరావతి జిల్లా నాయకులు రామానాయుడు, వెంకట్ రెడ్డి (మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ ), ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్, నాగేశ్వరరావు , వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్, అనిష్ లక్ష్మణ్ ఏపీజేఏసీ సంఘ సభ్యులు మరియు ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఏపీఎస్ఆర్టీసీ ఏపీ పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్, ఏపీ ఏపీఎస్ఆర్టీసి జిల్లాలో ఉన్న డిపోల సిబ్బంది పాల్గొన్నారు × ఏపీ జే. ఏ.సి, అమరావతి, కర్నూల్ జిల్లా. ఏపీ జే. ఏ.సి.అమరావతి మూడవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు " ఉద్యోగుల వేదనను చెబుదాం " అనే నినాదం తో ఈ రోజు కర్నూల్ జిల్లా కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ డాక్టర్ గా.సంజీవ కుమార్ వారిని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. ఉద్యోగులకు చెందిన ప్రధాన డిమాండ్స్ ను తెలియ పరుస్తూ రిప్రెజెనీటేషన్ ఇవ్వటం జరిగింది. ఈ క్రింది తెలిపిన ఉద్యోగుల యొక్క న్యాయమైన డిమాండ్స్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరడమైనది. ప్రధాన డిమాండ్స్: 1) ప్రతి నెల 1 వ తారీకున ఉద్యోగులకు జీతాలు , పెన్షనర్ల కు పెన్షన్ ఇవ్వాలి 2)



1.7.2018, 1.1.2019, 1.7.2019, 1.7.2021 పెండింగ్ లో ఉన్న 4 డి ఎ అరియర్స్ వెంటనే విడుదల చేయాలి 3) 11 వ పి ఆర్ సి కమిషన్ రికమెండ్ చేసిన పే స్కేల్స్ వెంటనే విడుదల చేయాలి. 4) పి ఆర్ సి అరియర్స్ వెంటనే విడుదల చేయాలి 5) పెండింగ్ లో ఉన్న 2 డి ఎ లు వెంటనే విడుదల చేయాలి 6). ముఖ్యమంత్రి పాదయాత్ర లో ప్రకటించినట్లుగా సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ లోకి మార్చాలి 6) కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి. 7) వి ఆర్ ఏ లకు సంబంధించిన ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలి. ఈ కార్యక్రమం లో ఏపీ జే ఏ సి అమరావతి అనకాపల్లి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కృష్ణ , ఎం టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి డ్రైవర్స్ సంఘ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ ప్రశాంత్, సిపిఎస్ ఉద్యోగుల జిల్లా సెక్రటరీ శ్రీనివాస రెడ్డి మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ కర్నూల్ డిపో 2 సెక్రటరీ మహేష్ పాల్గొన్నారు. ఏపీ జేఏసీ అమరావతి, కర్నూల్ జిల్లా.

## సిద్దేశ్వర అలుగు కోసం రాజకీయ పార్టీలు గళం ఎత్తాలి

బొజ్జా దశరథరామిరెడ్డి.



నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-ప్రజాస్వామ్యంలో పాలకులు అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయాలి, కానీ దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ లో దశాబ్దాలుగా ఇక్కడి పాలకులు గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ రాయలసీమ పట్ల వివక్షతను చూపుతున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. మంగళవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ... 1937 సంవత్సరంలో చేసుకున్న శ్రీబాగ్ ఒప్పందం కంటే ముందరే రాయలసీమ ప్రాంతంలో దుర్భిక్షం నెలకొందని, దుర్భిక్ష నివారణ కోసం 1937 లో శ్రీబాగ్ ఒప్పందం చేసుకుంటే ఆనాటి నుంచి నేటి వరకు రాయలసీమ ప్రాంతం మేధావుల చేతిలో, రాజకీయ పార్టీల ఓటు బ్యాంక్ అవసరాలతో రాయలసీమ అభివృద్ధి లో వెనుకబాటుకు గురవడంతో సీమలో నీటిహక్కుల కోసం ఉద్యమాలు చేపట్టారని ఆయన అన్నారు.సాగునీటి హక్కులు ఉన్న 19 లక్షల ఆయకట్టుకు గాను నేటికి కేవలం 9 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతోందని ఇది పాలకుల వైఫల్యమేనని, దీనిని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీలు కూడా మిన్నకుండ పోయారని వీరిని ప్రశ్నించవలసిన రాయలసీమ సమాజం కూడా నిద్రావస్థలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2012 సంవత్సరంలో ఏర్పాటు అయిన రాయలసీమ సాగునీటి సాధన సమితి తమ ప్రాంత సాగునీటి హక్కులకై ఒకవైపు పోరాడుతూనే మరొకవైపు సమాజంలో చైతన్యం కోసం ఉద్యమిస్తోందని ఆయన తెలిపారు. 2016 మే 31 న వేలాదిమంది ప్రజానీకంతో సిద్దేశ్వరం అలుగు శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించామని అందులో భాగంగా ప్రతి సంవత్సరం మే 31 న అలుగు శంఖుస్థాపన వార్షికోత్సవాన్ని జరుపుతున్నామని ఆయన అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టును ఖాళీ చేసి మనకు బురదను మిగిల్చిన వైనాన్ని గత సంవత్సరం జలదీక్ష ద్వారా ప్రపంచానికి చూపించామని దీనితో కేంద్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో 854 అడుగుల రూల్ కర్వ్ నిబంధన చేర్చడం మన విజయమని ఆయన తెలిపారు..ఈ సమావేశంలో సమితి కార్యదర్శి మహేశ్వర రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర నాయుడు, ప్రజా సంబంధాల కార్యదర్శి నిట్టూరు సుదాకర్ రావు, కార్యవర్గ సభ్యులు కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, ఏర్వ రామి రెడ్డి పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ సీపీ పార్టీ పాలనకు నాలుగేళ్లు పూర్తి..

నంద్యాల లో ఎంపీ, ఎమ్మెల్సీ, ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



..నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో దిగ్విజయంగా నాలుగేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న శుభ తరుణంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, జగనన్న నాయకత్వానికి జేజేలు పలుకుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, ఫామ్ షావలి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,డా. కల్లూరి రామలింగారెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ డా. కైపా రాముడు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్షకు మద్దతు

నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ కాంటాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు చేపట్టిన నిరాహార దీక్షకు× మద్దతు తెలియ జేసిన ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శిశ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అధికార పార్టీ నాయకులు సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నాలుగు సంవత్సరాల వైయస్సార్ పార్టీ పాలనలో ప్రజలకు గాని ప్రభుత్వ మరియు కాంటాక్ట్ కార్మికులకు గాని ఏమి లబ్ధి చేకూర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగస్తులకు ఒకటో తారీకు వస్తుందంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. వారికి సరైన సమయంలో జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి దాపురించింది. ఈ సమస్యలను గాలికి వదిలేసి ఏమి సాధించారనో సంబరాలు జరుపుకోవడం చెప్పాలని దుయ్యబట్టారు. జీతాల కోసం ఉద్యోగస్తులు ధర్నాలు చేస్తే వారిని భయభ్రాంతులకు

శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ ప్రదాన కార్యదర్శి

గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రతి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల నెత్తిన చేతులు పెడితే అభయహస్తం అనుకున్నారు కానీ బస్మాసురాస్తామని తెలుసుకోలేకపోయామని అన్నారు. ప్రజలను ఉద్యోగస్తులను కార్మికులను ఇబ్బందులు పెడితే రాబోయే కాలంలో ఏఐటీయూసీ కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## తమ్మినేనిని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించాలి

ఏవి సుబ్బారెడ్డి విత్తనాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్

నంద్యాల మా ప్రతినిధి మే 30 విభారె న్యూస్ :-తుమ్మితే ఊడిపోయే స్పీకర్ పదవిలో కొనసాగుతూన్న తమ్మినేని సీతారాంకు మతి చెడి మాట్లాడుతున్నారని సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆయనను తక్షణమే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించాలని అన్నారు. . గౌరవప్రదమైన స్పీకర్ పదవినీ అగౌరపరిచే విధంగా సీతారాం మాట్లాడడం దురదృష్టకరమని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస పట్టణంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలు స్పీకర్ పదవిని అగౌరపరిచే విధంగా ఉందన్నారు.బ్లాక్ కమాండోలను తీసివేస్తే ఫినిష్ అవుతాడని చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైసిపి నాయకులు చంద్రబాబు నాయుడు పై చేస్తున్న కుట్రలో భాగంగా ఇటువంటి వ్యాఖ్యలు బయటికి వచ్చినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చంద్రబాబునాయుడు కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రతను కేటాయించడంపై విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నడంతో వైసిపి నేతలలో మతి భ్రమిస్తున్నదని తెలిపారు. వారి నాయకుడిని మెప్పించే విధంగా సీతారాం మాట్లాడడం మంచిది కాదని పేర్కొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190